# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine*
*from The Telugu Fine Arts Society, Inc.*

**May 11, 1997**

మాతృదేవోభవ



**HAPPY MOTHERS DAY**

[redacted]

[redacted]

[redacted]

Bulk Rate
US Postage
Paid
Permit # 55
Somerset, NJ

Address Correction Requested

**MAY 1997**


ABSON
IMPORTS, INC.
1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
Tel: (908) 205-1515; Fax: (908) 205-1516
email: absil@aol.com
On other days by appointment only
నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన
మా షోరూమును సందర్శించండి
మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం
We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and
TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES
On Other Days By Appointment Only
abson imports
1628 Oaktree Rd
wood ave
Exit 131 Garden State Pkwy. SOUTH
HWY 27

1096/997

**From The President ...** **May 1997**

Dear Members/Guests:
On April 5, 1997, our association organized Spring Festival at Somerset, New Jersey. For the first time in the history of Telugu Fine Arts Society, three youngsters Anand Paluri, Rajita Bhavaraju and Padma Channamsetti organized a five hour cultural event to the amazement and joy of its members. This trio blended their areas of strength - Anand, his interpersonal skills and leadership, Rajita her task oriented skills and Padma her organizational skills - to form a superb team. This team was ably supported by Devarakonda Srinivasa Rao, Mallela Ramana Murthy and Peri Sastry.

This Spring Festival was supported by many sponsors and Annadathas; and we thank all of them. Highlights of this program along with names of supporters can be found in a separate article in this issue.

Finally, we want to salute Anand, Rajita and Padma. These "kids" made their parents very proud!

Rama K. Jonnada
President, TFAS


Open House:
May 31 & June 1
10.00 AM to 6.00 PM




Next Program
Begins
June 14

Logistic Computer Training

*A Computer Training School With a Difference*

*Guaranteed job for the Top 10% students**

*Placement Assistance is available for all students through our consulting division*

*Logistic Solutions, Inc. (LSI)*
120 Centennial Avenue
Piscataway, NJ 08854
Minutes Away from Route 287, Exit 5
Visit us at : www.logistic-solutions.com

* Subject to compliance with LSI's criteria

*With over 7 years experience in consulting, LSI is now offering training programs for Beginners, which will train you in*

- *Fundamentals of computing*
- *Operating Systems : Windows, Unix and DOS*
- *Programming in "C*
- *RDBMS : Oracle with PL/SQL, Pro*C, Forms 4.5, Report 2.*
- *GUI : Visual Basic / Powerbuilder*

*Each of these modules can also be taken as a separate certificate course*

Learn from the basics and become a Computer Pro in 160 hours

*1-888-LSI TRAIN*



Tel:(212) 888-3900

Fax: (212) 888-4783

SVR SECURITIES, INC.
155 E. 55TH STREET..SUITE 4K
NEW YORK, NY 10022
Member NASD/SIPC

(800) 469-5592

Vaikunta Murty
Gulivindala
*President*

*SVR* is successful brokerage house offering a wide range of investment choices. Our investment philosophy consists of capital preservation, growth, personalized service and client satisfaction.

SVR

*Investment Choices*

*STOCKS & BONDS
*Treasuries & Options
*IRA and Pension Plans
*Mutual Funds
*Zero Coupon Bonds & CD's

*Accounts Insured up to $50 million*

*Clearing Agent*
*Pershing/DLJ Secutities*

*Traders and Broker Inquiries welcome!*

1296/1197

# తెలుగు జ్యోతి

సంపుటి: 14    మే 1997    సంచిక: 5



**The Telugu Fine Arts Society, Inc.**
**(A tax exempt and not for profit corporation)**
**450 Westend Ave. #48, No. Plainfield, NJ 07060**

## తెలుగు కళా సమితి



**Board of Trustees 1996 & 1997**

President
Dr. Rama K. Jonnada
77 Hillcrest Ave.
Morristown, NJ 07960
Ph. (201) 267-1764
FAX (201) 455-0874

Secretary
Mr. Raghav Ponnaluri
450 West End Ave. #48
No. Plainfield, NJ 07060
Ph. (908) 668-1362

Treasurer
Mr. Seshu Tatikola
Ph. (908) 238-1681
FAX (908) 613-8842

**Committees**

Social Programs
Dr. D. Srinivasa Rao
Ph. (914) 838-0840
E-mail: dsr@vnet.ibm.com

Telugu Jyothi Publishing
Mr. Diwakar Peri
Ph. (908) 346-1794

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Dr.
Piscataway, NJ 08854
Ph. (908) 463-0876
FAX (908) 463-1221
E-mail: Kidambi1@aol.com

**Associate Editor**
Dr. Murty P. Bhavaraju
1061 Vail Rd.
Parsippany, NJ 07054
Ph. (201) 334-4586
FAX (201) 334-9086
E-mail: murtypbhavaraju@worldnet.att.net


ముఖ చిత్రం:
శిరం ఉదయలింగరావుగారి
'గృహ నిర్వహణ శాస్త్రము' నుండి

## మామాట

ఏప్రిల్ 5న తెలుగు కళా సమితి జరిపిన వసంతోత్సవం నాడు 400 పైగా సభ్యులు, అతిథులు వచ్చారు. పెద్దల తోడుతో పిన్నలు నడిపిన కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది. కొద్ది నెలల క్రితం మన కార్యక్రమాలకి ఎక్కువ మంది ఎందుకు రావటం లేదు అనే ప్రశ్న మనని బాధించింది. ఇంక ఆలోచించ నవసరం లేదు ఆ ప్రశ్న గురించి.

ఏప్రిల్ 19 సంగీతమూర్తి త్రయదినోత్సవంలో 50 మంది పిన్నలు, పెద్దలు పాల్గొన్నారు. ఈ పిల్లల సంగీతం విన్నాక ఈ దేశంలో కర్ణాటక సంగీతం మట్టుకు తరతరాలుగా వర్ధిల్లుతుందనే నమ్మకం కలిగింది.

ఈ కార్యక్రమాలలో పాల్గొన్న పిల్లల ఆసక్తి, ప్రావీణ్యతలను చూశాక తెలుగు కళా సమితికి ఇంతకన్న ముఖ్యమైన ధ్యేయం ఏముండాలి అనుకున్నాను. భారత దేశాన్నుంచి వచ్చే పెద్ద కళాకారుల కార్యక్రమాలు పెట్టుకుని, కొన్ని వేల డాలర్లు ఖర్చు పెట్టడం కన్న ఈ చిన్న కళాకారులను ప్రోత్సహించడమే గొప్పతనం.

ఈ రెండు సాంస్కృతిక సమావేశాలు చక్కగా అయిన సందర్భంలో అదే ఉత్సాహంతో తెలుగు జ్యోతి ధ్యేయాలను కూడా గమనించమని మన రెండవ తరంవారికి (పిల్లలకి) నా సలహా. తెలుగు జ్యోతి లోని కథలు, పద్యాలు, గేయాలు, కవులు–కవిత్వం మీద వ్యాసాలు-- ఇవన్నీ తెలుగు బాగా వచ్చిన వారు చదివి ఆనందించేవి. మన సంస్కృతి, ఇక్కడి జీవితపు సమస్యలు, ఉద్యోగాలు–భవిష్యత్తు-- ఈవిషయాలు పిల్లలకి ముఖ్యం. వీటి గురించి తెలుగు జ్యోతిలో వ్యాసాలు, ఉత్తరాల ద్వారా తమ అభిప్రాయాలను పంచుకోవచ్చు. ఇవి ఆంగ్ల భాషలోనే వ్రాసుకోవచ్చు (e.g. Food for Thought articles). ఇది చదివిన తల్లితండ్రులుతమ పిల్లలను తెలుగు జ్యోతి చర్చలలో పాల్గొనమని ప్రోత్సాహిస్తారని ఆశిస్తూ...

–మూర్తి భావరాజు



<u>విషయసూచిక</u>


| | |
|---|---|
| From the President | 3 |
| మామాట.......... | 4 |
| Spring Festival .... KVRao & Padma chennamsetti ..... | 5 |
| Tabla Vidwan Sri K. Parmjyoti ... Rama K. Jonnada... | 5 |
| సారీ (saree) సో సోరీ(sorry) ..... శశి | 6 |
| హైదరాబాదు లేఖ ..... ముదిగొండ శివప్రసాద్ ...... | 7 |
| మెఱుపులు ..... వేమూరి వేంకట రామనాథం ..... | 8 |
| శ్రీదేవి ...సాయిలక్ష్మి ..... | 9 |
| మా కాశీయాత్ర ..... కొమరగిరి అన్నపూర్ణ ..... | 9 |
| పసిరెక్క ..... గోపాలుని జయరాజచంద్ర ..... | 10 |
| Love is Blue - Bulusu Lakshman ...... | 11 |
| శ్రీ దామోర్ల రామారావు ..... శైలజ సోమయాజులు ..... | 13 |
| Contemporary Telugu Poetry in India .....PVG | 15 |
| ఇరవయ్యవ శతాబ్దపు కవులు ..... కల్లూరి శ్యామల..... | 18 |
| Food for Thought....... Murty Bhavaraju ... | 20 |
| How much Telugu are you? ...... P.S. Rao ... | 21 |
| ఇతర భాషలలోని .....వేమూరి వేంకటేశ్వరరావు | 23 |
| అమ్మ ... సుప్రభ ...... | 25 |
| 'ఈశ్వర' ఉగాది ......గురజాడ సత్యకుమారి .... | 26 |
| 20 Questions of the Month .... Bharathi Kalasapudi .... | 28 |
| Sangeetha Murthy ... Usha Kidambi | 30 |
| మౌల్వీ మసీరుద్దీన్ కథలు..... మహీధర నళినీమోహన్ .... | 31 |
| రామా కనవేమిరా ..... ఎ.జె. శాస్త్రి | 32 |
| Matrimonials ..... | 37 |
| రామస్మరణము ..... గుళ్ళపల్లి లక్ష్మీకమలమ్మ .... | 37 |


**********************************************

**Editorial Committee**

We are in the process of reorganizing this committee.

**********************************************

**Advertisement Donations**

Inside full page: $300; Half Page: $175; Quarter Page: $100; Business Card: $50 per year. Please call the editor for cover page ads. Our year is usually from January to December, but we can prorate the rates for part year.

**********************************************


The views expressed in the articles published in this magazine are those of the authors and not necessarily of the editors or the Telugu Fine Arts Society.


**********************************************


We acknowledge with thanks Mr. Thotakura Raghu, the Editor and the management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, the Editor of Wisdom magazine for permitting us to publish articles from their magazines.


**********************************************

## THE 1997 SPRING FESTIVAL

**- Dr. K.V. Rao & Padma Priya Channamsetti**

By any accounts, the 1997 Spring Festival organized by TFAS was a huge success! TFAS thanks all the members and non-members that have attended this program. Main attractions of the program are performances by our third generation. Highlight of the program is a dance performed by two tiny youngsters Sravya Saladi and Sriya Bhumi as Radha and Krishna. They delighted the audience with their fearless performance. Youngsters Saroja Bangaru, Pooja Atluru, Naveen Atluru, and Mytheli Penugonda performed two dance dramas beautifully. Bharata Natyam dance by two young sisters Nitya and Divya Chalikonda delighted the crowd. Three well choreographed group dances by Girija Kolluri, Beena Menon and Sudha Devulapalli were a big hit with the audience. This program also introduced new talent in drama through two drama skits " X+1" and "Sankranti Saradalu". The first one was directed by Sri Peri Sastry and the second by Mallela Ramana Murthy.

TFAS also honored two community leaders - Dr. Balamurali Ambati, the world's youngest doctor and Sri Kocherlakota Paramjyoti, a world renowened Tabla Vidwan.

TFAS expresses its deepest appreciation and thanks to the following donors, whose generous contributions helped cover 80% of the program expenses: Dr. Bandaru Raja Rao, Sri Dama Venkaiah, Sri Ram Kolluri, Dr. & Mrs (Dr.) Kocherlakota, Sri Satyam Srikonda, Dr. Srisailam and Sri Penupatruni. The following "Annapurnas" contributed to success of the program by preparing food: Bharati Bhavaraju, Bandaru Lakshmi, Dama Rajarajeswari, Jasti Vijaya, Kocherlakota Nirmala, Kondisetti Bharati, Manikonda Gowri, Nullinethala Rosa, Ponnaluri Parvathi, Prabha Raghunathan, Jyoti Rao, Srikonda Shanti, Tadikonda Vasundhara, Tatikola Kanaka, Mangala Maruti Devi Yendamuri, Bharati Nadella, Rajita Bhavaraju and Mahalakshmi Kalisipudi.

Eventhough the program was a success and was liked by one and all, it did go a bit too long for which TFAS apologizes.

## TABLA VIDWAN SRI K. PARAMJYOTI

**- Rama K. Jonnada, Morristown, NJ**

On April 5, 1997, during SPRING FESTIVAL, Telugu Fine Arts Society honored Sri Kocherlakota Paramjyoti, the great Tabla Vidwan and a long time member of TFAS for his life time services to our community. Our youngsters , as they were growing up, learnt about Hindustani classical music through his Tabla performances in our cultural programs. Here is a brief sketch of Sri K. Paramjyoti written by Maryann Houligan.

Kocherlakota Paramjyoti, known to Hindustani Music fans throughout the world as K. Paramjyoti, has had one of the most illustrious careers in the field of Tabla playing. He began his study of Tabla at the age of 11 and studied under the late Ranjit Bahadur Kaushal, who later became his brother-in-law. In his twenties, he came to become the "Shahgrid" or disciple of Ustad Ameer Hussain Khan, one of the greatest Tabla Players of the 20th century. K. Paramjyoti came to accompany, in his career of fifty years in the classical music field, such artists as Mrs. Lakshmi Shaw, Pandit Shivkumar Sharma, Pandit Hariprasad Chaurasia, Padma Vibushan V.G. Jog, Ustad Hafiz Ahmed Khan, G.S. Sachdev and Pandit Ravi Shankar.

By the late 1970's he became the most sought after Tabla player in the United States, and was requested by Pandit Ravi Shankar to be premier Tabla player in many music festivals including The Ravi Shankar All Night Concert in New York. He has performed in such prestigious places as Carnegie Hall, Lincoln Center, Woodstock, and throughout India, Canada and even the Bahamas. Apart from his career as an acclaimed Tabla player, he is also a Chemical Engineer. He has trained hundreds of students, Indian, American, and others. He has trained and groomed his own son, Kochelkota Prashant, to become a celebrated name in Classical Music and has passed on all of his art to him. Regardless of all other accomplishments, he is best remembered by a statement made by Pandit Ravi Shankar in an interview to the New York Times in which the Sitar maestro said: "K. Paramjyoti apart from all other things, is the only man who has no enemies in this world."

# సారీ (saree)సో సోరీ (sorry)

–శశి, Fair Lawn, NJ

తెలుగు కల్చరల్ ప్రోగ్రాం అని చెప్పి **ధారాళం**గా యింగ్లీషులో లెక్చర్స్ యిస్తున్న కార్యకర్తల గురించి ఆవేశంగా మంజూతో విమర్శిస్తున్న నేను ఎవరో పిలిచినట్లు వెనక్కి తిరిగి చూచాను. అదేమిటో గుమ్మడికాయలదొంగంటే భుజాలు తడుముకున్నట్లు మనగురించి ఎవరైనా ఏదైనా అనుకుంటే **ఆ**మడ దురంలో వున్నా మనకు తెలిసిపోతుందనుకుంటాను.

మావారూ, మంజూ వాళ్ళాయన **మా** వైపు నవ్వుతూ చూస్తూ ఏదో అనుకుంటున్నారు. 'అమ్మో వీళ్ళేదో మనగురించే చెప్పుకుంటున్నారు పదండి అడుగుదాం' అంటూ అటు వెళ్ళాము.

ఏదో నవ్వుతూనే అనుకుంటున్నారు కదా ఈవిడకెందుకు ఉలుకు అనుకోకండి. కర్ణుడికి సహజ కవచ కుండలాల్లాగ మా వారికి మంచికి, చెడ్డకి అన్నింటికీ పెదాలమీద అలా చిరునవ్వు వుంటూనే వుంటుంది. అందుకే ఒక్కోసారి అంటుంటా న్నేను 'ఎలాంటి విషాద వార్తనైనా నవ్వుతూ చెప్పే యిండియన్ న్యూస్ రీడర్‌గా బాగా పనికి వస్తారండి మీరు' అని.

'ఏవిటీ ఏదో చెప్పేసుకుంటున్నారు?' అని అడిగాను. 'నీ సారీ గురించే' అన్నారు. 'ఏమిటట' అని అడిగాను.

'వీళ్ళిద్దరూ చెప్పుకుని ఒకే షాపులో కొన్నట్లున్నారు. మా మిసెస్‌కి అటువంటిదే సారీ వుంది అంటున్నారు రావుగారు' అన్నారు.

'యిదేమిటండోయ్ మీరెప్పటి నుండి ఆడవాళ్ళ చీరెలు గుర్తుంచుకోవటం మొదలు పెట్టారు' అని ఆశ్చర్యంగా అడిగింది మంజు. తను ఏమయినా అనుకుంటుందేమోనని 'సరేలే రావుగారికి ఆమాత్రమైనా గుర్తుంది. మా వారికి నా చీర ఒక్కటీ గుర్తుండదు' అన్నాను గుణుస్తున్నట్లు.

'బాగుందోయ్ నువ్వు షోకేసులో బొమ్మలాగ ఒకచీర ఒకసారి కంటే ఎక్కువ కట్టవాయె యిక నాకేం గుర్తుంటుంది? సరే కాని మనమిక బయలుదేరుదామా? మళ్ళా హారీషును పికప్ చేయాలి? '

. . . . . . . . . . .

అందరికీ బై చెప్పి బయటకు వచ్చేసరికి అర అంగుళం స్నో పడివుంది. హా( యిప్పుడు యింటికి వెళ్ళగానే మళ్ళీ చీరలో నుండి పేంటూ, షర్టులోకి వేషం మార్చాలి కాబోలు అనుకున్నాను. ప్రొద్దున్నే ఆయన్ను ఎలాగో ఒప్పించి తీసుకెళ్ళాను ప్రోగ్రాంకి, సాయంత్రం హారీషును నేను పికప్ చేసుకుంటానని.

కారు సీట్లోకి వాలి కళ్ళు మూసుకున్నాను. నిజమే ఆయన అన్నట్లు, ఒక చీర, ఒకసారి కంటే ఎక్కువ కట్టే అవకాశమే రాదు. ఏదో ఈ కల్చరల్ ప్రోగ్రామ్స్, సాహితీ సమావేశాలూ, గెట్‌టుగెదర్స్ పుణ్యమా అని అప్పుడప్పుడయినా చీర కట్టే అవకాశం వస్తుంది. లేకపోతే ఈ పాటికి చీర ఎలా కట్టుకోవాలో కూడా మర్చిపోయేదేమో తను అంటే అతిశయోక్తి కాదు.

మొదట్లో నా దేశ సంస్కృతి నేను ఎందుకు కాదనుకోవాలి అనుకుంటూ చీర కట్టుకుని వెళ్ళేది వర్కుకి. కాని ఆ బస్సులో **ఇదీ** మిగిలిన ప్రయాణీకులు వింతగా చూడకపోయినా తనకు తనే వాళ్ళలో విడిగా తీసి పెట్టినట్లు అనిపించి డ్రస్సులు, పేంటు షర్టు వేసుకోవటం మొదలు పెట్టింది. అదీకాక చీర**తో** స్నోలో నడవటం కష్టంగా వుండేది. **అందుకే** కాబోలు 'Be a Roman while you are in Rome' అని సరిపెట్టుకుంది. కనీసం శని, ఆదివారాలయినా సారీ కట్టుకుందామంటే పిల్లల్ని బాల్‌గేమ్స్‌కి డ్రాప్ చేయటంపికప్ చేయటం, మ్యూజిక్ క్లాసెస్, **కరాటీ** లెసెన్స్, గ్రోసరి షాపింగ్ యిలా అనుకుంటూ ప్రొద్దున్నే నైటీలోనుండి పేంటూ, షర్టులోకి పరకాయ ప్రవేశం. యిక చీరలు మార్చి, మార్చి కట్టే అవకాసం ఎక్కడ?

చిన్నప్పటి నుండి తనకు చీరల పిచ్చి ఎక్కువే. అందులో కాటన్స్, నేత చీరలంటే మరీనూ. కాని గంజిపెట్టి యిస్త్రీ చేసుకునే వీలూ, తీరిక లేక అవి తీసుకురాదు. అందుకే యిండియా వెళ్ళినప్పుడు రోజూ కాటన్ చీరలే కడుతుంది. అమ్మయితే ఒకటే గొడవ. 'నువ్వు వచ్చావని చూడటానికి ఎవరో ఒకరు వస్తారు కాస్త మంచి చీరలు కట్టుకో తల్లీ' అని ఒకరోజు యిలాగే సాయంత్రం వరకూ కూర్చుని, ఏం తోచటం లేదని సినిమాకి బయలుదేరాం. 'అదేమిటీ చీరైనా మార్చుకోకుండా అలాగే వెళ్ళిపోతావా' అంది అమ్మ. 'అబ్బా పోనీలే అమ్మా నాకు ఈ కాటన్ సారీనే యిష్టం' అన్నాను. 'అసలు మీ అమ్మాయిని ఒక నేత చీరలు నేసే వాడికి కట్టబెట్టాల్సింది అత్తయ్యగారూ' అని ఈయన జోకు చేసారు. ఈయన మాటతీరు తెలియని మా డ్రైవరు 'బాబుగారు భలేగా మాట్లాడుతారు' అని ముఫ్ఫై మెలికలు తిరిగిపోయాడు. అబ్బో యిదేనా ఈయన నా చీరల పిచ్చి గురించి చాలానే జోకులు చేస్తుంటారు. ఒకసారి అమ్మ 'నీకు నైటీ అలవాటు కదా, యిలా వుక్కా, వేడి అంటూ ఆ చీరలో పడుకుంటావెందుకే' అంటే ఈయనగారు వెంటనే అందుకొని 'అబ్బో మీ అమ్మాయికి, గుర్రం మీద రాకుమారుడిలా రాత్రిళ్ళు నేను కలలోకి వస్తానట అందుకే ఎప్పుడూ నాకోసం అలా తయారయి వుంటుంది' అన్నారు.

కారు ఆగినట్లు అనిపించి 'ఙ అప్పుడే యిల్లు వచ్చేసిందా అంటూ ఆలోచన్లనుండి తేరుకుని లేచాను'. 'యిల్లురాలేదు మనమే యింటికి వచ్చాం' అన్నారుమా వారు నవ్వుతూ. మీ అరువు జోకుకి నేనేమో నవ్వను లెండి అన్నట్లు ఆయన వైపు ఒక చూపు విసిరి యింట్లోకి నడిచాను.

చీర మడతబెట్టి హేంగ్ చేస్తూ అనుకున్నాను. వీటిలో సగం పైగా యింకా కట్టనే లేదు. మళ్ళా అవి అలాగే యిండియా తీసుకు వెళ్తే అమ్మమ్మ గోల పెడుతుంది. పోయిన సారి వెళ్ళినప్పుడూ అంతే, అమ్మమ్మ ఒకటే గొడవ. 'అదేమిటే కొన్న చీరలు అసలు మడతలైనా విప్పలేదు అలాగే తీసుకు వచ్చేసావు, తిరిగి మళ్ళీ కొంటున్నావు వేలు, లక్షలు తగలపోసి. అయినా యిదేం చోద్యమే తల్లీ మా చిన్నప్పుడు యింటి ముందుకి నారాయణపేట, వెంకటగిరి చీరల మూటలు వస్తే వాటిలోనే కొనుక్కునేవాళ్ళం. మీలాగ చీరలకోసం కంచి, బెంగుళూరు, మైసూరు అంటూ అంతంత దూరం వెళ్ళలేదే తల్లీ.' అని ఆశ్చర్యపోయింది.

'నీకు తెలియదులే అమ్మమ్మా. అప్పుడే యివి కొని రెండు, మూడు సంవత్సరాలు అయింది కదా పాత ఫ్యాషన్ అయిపోయాయి. లేటెస్ట్‌వి కొనుక్కోవా[illegible] మళ్ళీ' అంటే 'ఆమాత్రం దానికి అన్నేసి కొనుక్కోవడమెందుకే?'అని అడిగింది. 'ఏదో ఆ[illegible] అమ్మమ్మా షాపులో చూచినప్పుడు వాటి డిజైన్లూ అవీ చూసి ముచ్చట పడి ఎప్పుడైన[illegible] కట్టుకొనే అవకాశం రాకపోతుందా అని కొనేసుకుంటాను. కానీ అన్ని అవకాశాలు రే[illegible] రావు ఒక్కోసారి. అందుకే తిరిగి తీసుక రావటం అవుతుంది' అన్నాను.

'ఏమిటోనమ్మా మీ జీవితాలు అజీర్తి రోగి ముందు పంచభక్ష్య పరమాన్నాలు వెండి పళ్ళెంలో వున్నా తినలేనట్లు, వుండి అనుభవించ లేనితనం' అని గొణుక్కుంటూ అక్కడమండి వెళ్ళపోయింది.

. . . . . . . . . . . . .

'ఏమోయ్ టైమవుతుంది వస్తున్నావా లేదా. కాఫీ చేసాను వేడిగా తాగి వెళ్దువుగాని రా[illegible] మావారి పిలుపుకి ఆలోచన్లనుండి తేరుకుని, కిచెన్ లోకి నడిచాను.

# హైదరాబాదు లేఖ

తెలుగు వెలుగులైన ప్రవాసాంధ్రులకు ఆంధ్రప్రదేశ్‌లోని నివాసాంధ్రులందరి పక్షాన, ఈశ్వరనామ సంవత్సర శుభాకాంక్షలు. వేప పచ్చళ్లతో మామిడికాయలతో కొత్తతెలుగు వత్సరం రానేవచ్చింది. ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాల శాఖ, వివిధ సాంస్కృతిక సంస్థలు కవి సమ్మేళనాలు నిర్వహించారు. హోలీ, శివరాత్రి ఉత్సవాలు శ్రీశైలం, వేములవాడ వంటి చోట్ల వైభవంగా జరిగాయి. ఆళ్ళగడ్డ (రాయలసీమ) లోని అహోబిలమఠం, తెలంగాణా యాదగిరిగుట్టలలో శ్రీ లక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవంగా జరిగాయి. శ్రీమతి ఉమా రామారవు లాస్యప్రియ పక్షాన శైవకథాసంబంధ చిత్రకూటమహాత్మ్యం కూచిపూడి నృత్యరూపకం ప్రదర్శింపజేసింది. కర్నూలు జిల్లా ఆళ్ళగడ్డకు ఇరవై కిలోమీటర్ల దూరంలో అహోబిలక్షేత్రం ఉంది. ఆలయంవారి పిలుపుపై బ్రహ్మోత్సవాలకు అక్కడికి వెళ్లాను. ఇది కొన్ని వేల సంవత్సరాలనాటి క్షేత్రం. కొండలమధ్య లోయలు–కోనల మధ్య స్వయంభువుగా వెలిసిన దైవం–కల్యాణోత్సవం–చూడడానికి నేల ఈనినట్లు జనసమ్మర్దం–చూచి ఆశ్చర్యపోయాను–నిజానికి మన భారతీయ సంస్కృతి ఇంకా గ్రామీణులలోనే సజీవంగా ఉంది–అనిపించింది. ఇది వడగళ్ వైష్ణవ సంప్రదాయానికి చెందింది–లోగడ అల్లసాని పెద్దన, ఎర్రాప్రగడ, అన్నమాచార్యులు ఇక్కడనే మంత్రోపదేశం పొంది తపస్సు చేసుకున్నారు. ఇక్కడ నవ నారసింహుల ఆలయాల పునరుద్ధరణ జరగడం చూచాను.

" ఆమని గొంతెత్తి పిలిచెను ఏమని?
ప్రవహించి పారెను మధువని
వికసించి ఆడెను నవధుని
శుభశాంతులిల పొందాలని!"

ఒక రాజకీయ పార్టీగా కాంగ్రెసు మొత్తం దేశంలోపల క్రమక్రమంగా అదృశ్యమవుతున్నది. రాష్ట్రకాంగ్రెసు నాయకునిగా రోశయ్యగారిని తీసివేసి మల్లికార్జున్‌ను (మాజీ కేంద్రమంత్రి) నియమించారు. కోనసీమ తుఫాను కారణంగా దేవునికి కొట్టే కొబ్బరికాయ ధర ఎనిమిది రూపాయలకు చేరుకుంది. కొత్త బడ్జెట్ వల్ల పోస్టల్–రిజిస్ట్రేషన్ రేట్లు పెరిగాయి. సిగరెట్లు బీడిల ధరను కూడా పెంచారు.

మాజీ ప్రధాని దేవెగౌడ బంధువులు పెట్రోలు పంపులకు సంబంధించిన అవినీతికేసులలో ఇరుక్కున్నారు. బొంబాయి, ఢిల్లీ కార్పొరేషన్లు బి.జె.పి. గెలుచుకుంది. పూనా నగరం కాంగ్రెసు దక్కించుకుంది. మద్యనిషేధం–బియ్యం సబ్సిడి, రాష్ట్ర ఆర్థికవ్యవస్థను నాశనం చేశాయని ముఖ్యమంత్రి ప్రకటించారు. కేంద్ర మాజీ మంత్రి కల్పనాథ్‌రాయ్‌కి టాడాకోర్టు పదేండ్లు కఠిన కారాగారశిక్ష విధించింది. ఉత్తరప్రదేశ్‌లో బి.జె.పి, బి.ఎస్.పి. సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడటంతో దేశ రాజకీయాలు పెను మలుపులు తిరిగాయి. పి.వి.నరసింహారావు దర్శనానికి కొన్ని నెలలముందుగా ఇంటర్వ్యూ బుక్ చేసుకోవలసి వచ్చేది–అటువంటిది పదవిలోనుండి దిగిపోయాక మొన్న కంటి ఆపరేషన్ చేయించుకుంటే కనీసం పలుకరించే నాథుడే లేడు–పదవీ రాజకీయాలు ఇలావుంటాయి.

శ్రీమతి జమున కుమార్తె స్రవంతి "డాక్టర్ సుమలత" అనే టి.వి. సీరియల్‌లో చక్కని నటన ప్రదర్శించింది. ఈ టి.వి. సీరియల్ యూనిట్‌కు వంశీ ఇంటర్ నేషనల్ పక్షాన ఘనసన్మానం హైదరాబాదులో జరిగింది. హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయంలో చారిత్రక నవల–శతాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. వెగేష్న–పద్మావతి సంస్థలో వంశీ రామరాజుగారు రాయప్రోలు సుబ్బారావు గారి జయంతి వైభవంగా జరిపారు. జనవరి తెలుగుజ్యోతిలో కనకప్రసాద్ గారి డిలాన్ థామస్ అనువాదం అందంగా 'నేటివిటీ' తో ఉంది. ఆసంచికలో హైదరాబాదు లేఖలో ముద్రణాదోషాలు దొర్లాయి. ఇది పెద్దతప్పే. క్షమించాలి.

పీసపాటి నరసింహమూర్తి (నటుడు) తెలుగు విశ్వవిద్యాలయం నుండి యాభైవేల రూపాయల విశిష్ట పురస్కారం అందుకున్నారు. ప్రముఖ చలనచిత్రనటి శ్రీదేవి పెండ్లి చేసుకున్న కొద్దివారాలకే ఆడబిడ్డను కన్నది. ప్రముఖనటి పండరీబాయి లారీ ప్రమాదంలో కాలు పోగొట్టుకొని చలనచిత్ర జీవితం విరమించుకున్నది. నష్టపరిహారంగా నాలుగు లక్షలు ఇన్సీరెన్సు కంపెనీ చెల్లించింది.

దామోదరం కృష్ణవేణి (మాజీ ముఖ్యమంత్రి సంజీవయ్య గారి భార్య), ప్రముఖ రాజకీయ నాయకుడు సాహితీవేత్త బెజవాడ గోపాలరెడ్డి కన్నుమూశారు. ప్రముఖకవి, సంగీత విద్వాంసుడు ఎస్.రాజన్న కవి, మాజీ కేంద్రమంత్రి వీరేంద్రపాటిల్ పోయారు. రాష్ట్రమంత్రి గొట్టిపాటి హనుమంతరావు ఆకస్మికమృతి విచారకరం.

ప్రముఖ సంగీత విద్వాంసురాలు స్వర్గీయ శ్రీరంగం గోపాలరత్నంగారి వర్ధంతిని కళారాధన సంజయ్ కిశోర్ ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలో విద్యుత్‌కోతవల్ల పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. స్వతంత్రం వచ్చిన యాభై సంవత్సరాల తర్వాత కూడా భారతదేశ పరిస్థితి ఇలావుంది. తాగేందుకు నీళ్ళులేవు. కరంటులేదు. చేసేందుకు ఉద్యోగాలు లేవు. చదువుకునేందుకు సీట్లు లేవు. అందుకే మేధావులు విదేశాలకు వలసపోతున్నారు.

ప్రస్తుతానికి ఇవీ విశేషాలు. మళ్ళీ వచ్చేనెల కలుద్దాం! అందాకా సెలవు.

-- మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్–2-2-647|132–బి., సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, హైదరాబాదు.



# మెఱుపులు: విఘ్నేశ్వరుడు

వేమూరి వేంకట రామనాథం, Piscataway, NJ

విఘ్నేశ్వరుని గుఱించి తెలియని హిందువు ఉండడనటం అతిశయోక్తి కాదనుకుంటాను. అయన పార్వతీమాత ప్రేమతో స్వరక్షణకై పసుపు నలుగుతో సృష్టించిన బుజ్జిపాపయని, తెలియక తండ్రి పరమశివుడు వధించగా తెగిన శిరస్సు స్థానంలో ఒక ఏనుగు తలను ధరించిన విచిత్రాకృతి అని, తల్లి చుట్టు ప్రదక్షిణములు చేసి అతిశక్తిమంతుడైన అన్న సుబ్రహ్మణ్యుని కన్న వేగం కలవాడని తలితండ్రుల మెప్పుపొందిన మేధావి అని, వ్యాసునకు భారతం వ్రాయడానికి తగిన వ్రాయసకాడుగా బ్రహ్మ సూచించిన పండితప్రకాండుడని, బొజ్జ ఉబ్బే కుడుములు తిని అది విచ్చగా నవ్విన చంద్రునికి శాపం ఇచ్చిన లంబోదరుడని, ఆది దంపతులకు ప్రియపుత్రుడని, లోకపాలకులయిదుగురిలో – బ్రహ్మ, విష్ణు, మహేశ్వర, గౌరీమతల్లులతోపాటు – ఒకడుగా పరిగణించబడిన వేల్పు అని,ఈ మధ్య అమెరికానుండి ఇండియావఱకు భక్తులు సమర్పించిన పాలు, (ఒకటి రెండు రోజులుమాత్రం) జుఱ్ఱిన శిలావిగ్రహమని మనం ఎఱిగినదే. ఈ విషయాల సార్థక్యం వ్యక్తుల విశ్వాసవ్యవస్థమీద ఆధారపడి ఉంటుంది. – ఇవన్నీ నిజమైన దివ్యసన్నివేశాలనుకోవటం నుంచి ఇవన్నీ కట్టుకథలు అనుకోవటం వఱకు. ఈ ప్రశ్నను నా వ్యాసంలో స్పృశించను.

కాని యిన్ని సహస్రాబ్దాలుగా, కాదు విశ్వం సంభవించిన మొదలు, విఘ్నేశ్వరుడికింత ప్రాముఖ్యం ఎందుకు వచ్చింది అని నాలో నేనే ప్రశ్నించుకున్నాను – పౌరాణిక, మతవిషయకస్థాయిలలో కాకుండా. ఆయనను మనం కొలుచుటేకాక, ఏ దేవుణ్ణి ఆరాధించాలనుకున్నా ముందు విఘ్నేశ్వరుని పూజిస్తాంగదా. ఉదాహరణకు, సత్యనారాయణవ్రతం చేస్తున్నప్పుడు ప్రప్రథమంగా విఘ్నేశ్వర పూజచేస్తాం. పెళ్ళి, ఉపనయనం మొదలయిన శుభకార్యాలలో మున్ముందుగా విఘ్నేశ్వరపూజ జరుగుతుంది. సాధారణంగా మనం వినే సమన్వయమేమంటే, విఘ్నాలు ఏమీ కలుగకుండా చేయమని ఆయనను ప్రార్థిస్తున్నాము, అని. పూజాక్రమములోని

" ఆదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం గణాధిపతి పూజాం కరిష్యే

"సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్యనజాయతే"

అన్న శ్లోకం ఈ భావాన్ని బలపరుస్తుంది. ఇది విశ్వాసస్థాయిలోని సమన్వయం.

అదికాక సాధారణ మానవజీవితానికి అనుగుణంగా ఒక సమన్వయం ప్రతిపాదించవచ్చును. విఘ్నేశ్వరుడు "సవ్యమైన ప్రారంభాని"కి సంకల్పసంకేతము.అనగా ఏ కార్యమైనా సవ్యంగా ప్రారంభించబడినప్పుడు సవ్యంగా ఫలిస్తుంది, ప్రారంభం అపసవ్యమయితే తరువాతి ప్రయత్నాల ఫలితం అసంపూర్ణంగానో అసంభవంగానో ఉంటుంది. ఈ భావం మన మనఃఫలకాలమీద వెలుగనట్లు ప్రకాశింపచేసే భగవత్ స్వరూపి విఘ్నేశ్వరుడు. విఘ్నేశ్వరునికి దైవస్థాయిలో ఉన్న ప్రథమత్వానికి మన జీవితస్థాయిలో ఈ విధమైన అంతర్యం ఉన్నదని నా ఊహ.

ఇక సవ్యమైన ప్రారంభమంటే ఏమిటో కొంత విచారించవలసి ఉంది. భౌతికంగా, ఉత్సవప్రాయంగా కొన్ని ప్రయత్నాల నిర్వహించబడుతాయి. ప్రారంభోత్సవాలు, ప్రారంభశిలాప్రతిష్ఠలు ఈ కోవలోకి చెందుతాయి, ఉదాహరణార్థం.అయితే యివి జరిగిన పిదప, ఆ ఉత్సవోపరికార్యక్రమాలుకాని, భవన నిర్మాణం కాని, వాటిద్వారా క్రమపద్ధతిని పనులు జరగటంకాని ఎలా ఉంటున్నాయి, అన్నది ముఖ్యమయిన అంశం. ఇవి సవ్యంగా జరగని పక్షంలో ప్రారంభం సవ్యమైనదికాదు అని చెప్పాలి. ప్రారంభం యొక్క ఉద్దేశ్యం ముందు పని జరగాలనికదా, అది కుంటుపడినప్పుడు ప్రారంభం అసందర్భంగాను, భావికార్యక్రమానుకూల్యతలు క్షుణ్ణంగా విచారించని తొందరపనిగాను మనం తీర్మానించాలి. ఆరంభశూరత్వం అన్న ప్రయోగం తెలుగువారు చాలమందికి చిరకాల విదితమేగదా. అనాగా, మొదట క్షణమాత్రమైన శూరత్వం లేక ఆవేశంతో ఒక పనిని ప్రారంభించి, అది క్రమంగా నిర్వహించుకోలేకపోవటం. (ఈ మధ్య ఒక నవ్వుల విసరు విన్నాను.."వెనుక ఒకడు పాతిన పునాదిరాయి మీదనే యీ మహానుభావుడు ఈనాడు మఱొకటి పాతుతున్నాడు, "అని).

ఇంతవఱకు ప్రారంభం గూర్చి సాధారణ అర్థంలో ప్రసంగించాం. దానికి గల సమగ్ర అంతర్యం ఒకటి రెండు రంగాలపరంగా సూచిస్తాను. విద్యారంభం చేయటమంటే కేవలం టైవేసుకుని, బూట్లుతొడుక్కొని, ఆటోలో పరిగెత్తటం మాత్రమేకాదు. విద్యాభ్యసనానికి ముఖ్యంగా వలసినది గురువు. గురువులేనిదే విద్య ఒంటబట్టదు, విద్యకుగల విశిష్ట–సందర్భంగా, అని మన సంప్రదాయం. దీనికి సర్వకాలస్మరణీయమైన ఉదాహరణ ఏకలవ్యుని ఉదంతమే. అతడు ద్రోణాచార్యులును గురువుగా హృదయపీఠంలో నిలబెట్టుకుని, ఆ గురువుపైని గురితో తన సాముగరిడిలో అసమానమైన గురిని ఆర్జించాడు. (ద్రోణుని తరువాతి ప్రవర్తన విషయం అటుంచండి.) దీని అంతరార్థమేమంటే గురువు సమక్షంగా కాని, పరోక్షంగా కాని, విద్యాభ్యసనంలోని మౌలికసత్యాలను వివరిస్తాడు అని. ఈ ధోరణిలో విద్యారంగంలో సవ్యమైన ప్రారంభం అంటే సమర్థుడైన గురువు దగ్గఱ విద్యాభ్యాసం చేయడం అని అర్థం. (సంగీత, నృత్య విద్యార్థులకు ఈ సత్యం ఇంకా దృఢంగా అర్థమవుతుంది.)

దీనికే మఱొక విఱుపు చూపిస్తాను. ఉపనయనంలో గాయత్రీమంత్రం వటువునకు ఉపదేశించవలసినది ప్రప్రథమంగా తండ్రి. పురోహితుడు, ఇతరులు తరువాత వానిచేత వల్లింపచేయవచ్చుగాని, మొట్టమొదటగా ఆ మంత్రోపదేశం తండ్రి ముఖంగా జరగాలి. ఇదికూడ సవ్యమైన ప్రారంభానికి ఒక విశిష్టమయిన ఉదాహరణ. వటువునకు భిక్ష ప్రప్రథమంగా తల్లి ప్రసాదించాలి. ఇదికూడ మన సంప్రదాయమే. ఇలాంటి మాతాపితల ప్రథమత్వాలలో ఎంతో అర్థం నిబిడంగా ఉన్నది.

ఇక ఆధ్యాత్మికరంగానికిపోతే, సవ్యమైన ప్రారంభం అన్నపదానికి ప్రత్యేకార్థం ఉంది. ప్రార్థనామార్గం నిశితమైనది. గడితప్పనిదికావలెనంటే సాధారణంగ ఎవరో ఒకరియొద్ద "ఉపదేశం" పొందటం సామాన్యమైన పద్ధతి. ఆధ్యాత్మికచింతన ("మెడిటేషన్") వంటి ఏకాగ్రత పూనేముందు తగిన నేపథ్యం – లేదా, తగిన దివ్యాక్షరాలు – ఒక సిద్ధుని వంటి వ్యక్తి దగ్గఱ పొందటం ఫలమంతమని పెద్దలు చెపుతారు. భగవంతుని ప్రార్థించటానికి ఎవరు మధ్యవర్తి ఉండనవసరమం లేదు, నిజమేకాని, ఒక నియుక్తము, నిర్దిష్టము అయిన ఒరవడిలో తపస్సుచేయపూనినపుడు ఏదో ఒక నిర్ధారితమైన మార్గం అలవఱచుకోవడం అవసరం. ఇది గురువు దగ్గఱనుంటి వస్తుంది. దేశంలో ఎందఱో బాబాలు, యోగులు, స్వాములు ఉన్నారుగదా. వారి వ్యక్తిగతసామర్థ్యాలతో మనకు పనిలేదు. కాని వారిలో ఎవరో ఒకరి ఉపదేశమో, మహిమో, చిత్రమో, మూలంగా పెట్టుకుని ఆధ్యాత్మికచింతన చేయటం సాధారణంగా మనం గమనిస్తున్నాం. సమాజాలలోకిగాని, భక్తబృందాలసమావేశాలకు గాని, సహస్రనామకీర్తనలకుగాని, ఫలాని దేవుని పేరునపూనే దీక్షలకుగాని, ఇలాంటి సార్థక్యం ఉంది. ఇవన్నీ ఆధ్యాత్మికరంగంలో సవ్యమైన ప్రారంభానికి ఉదాహరణలుగా చెప్పుకోవాలి, ఆలా గ్రహించిన ప్రభావం ఒక్కొక్కప్పుడు పరోక్షంగా కూడా ఉండవచ్చు.

ఈ భావమే వానప్రస్థ, సన్యాస – ఆశ్రమాలు అవలంబించటంలోకూడా చెలామణీ అవుతుంది. తగిన ఉపదేశానికి ఇక్కడకూడ అవసరం ఉన్నది. అదిలేనిదే సవ్యమైన ప్రారంభం జరిగినట్లుకాదు.

ఉదాహరణలనటుంచి, సవ్యమైనప్రారంభం అన్నపదానికి

మూలప్రాయమైన విశేషమొకటి ఉంది. ప్రారంభించిన కార్యంపట్ల ప్రారంభకునికి నిర్మలమైన విశ్వాసం, ఆరాటం ఉండాలి. అదిలేనిదే సాధనలో సఫలత్వం సంభవించదు. ఇది విద్యార్జనకు వర్తిస్తుంది. ఆధ్యాత్మికోత్తేజానికి వర్తిస్తుంది. సంగ్రామకార్యానికి వర్తిస్తుంది. చేపట్టిన అన్ని రంగాలకు వర్తిస్తుంది.

విఘ్నేశ్వరుడన్న కల్పనలో మఱొక వైశిష్ట్యం ఉంది. విఘ్నాలను నివారించుమనిగదా ప్రతిభక్తుడు ఆయన మూర్తికి నమస్కరించి విన్నవించుకొనేది. (ఈ వ్యాసం మొదట్లో ఉన్న శ్లోకం చదవండి.) ఆయన ఉన్నాడో, యిలాంటి ప్రార్థనలను అందుకొనగానే నెరవేర్చుతాడో నాకు తెలియదుకాని, ఈ క్రమంలో ఒక పరమార్థం ఉన్నది. ఏ కార్యమైనా నిర్వహించటంలో, విజయవంతంగా కొనసాగించటంలో, అవరోధాలు విఘ్నాలు ఉండవచ్చునని తెలిసికొని, అవి యేమేమో వాస్తవికతాదృష్టిలో పసికట్టి, వాటిని ఎదుర్కొనే ఉపాయాలను సన్నిద్ధం చేసుకోవాలి, అన్న త్రివిధసూత్రం ఈ పూజలోని అంతరార్థం. వ్యక్తికి పరిపక్వత పెరిగినకొలది యీ ప్రతిపాదనలోగల సత్యం గోచరమవుతుంది. అది కొఱవడి కేవలం భక్తిమీదనే ఆధారపడినవానికి విఘ్నేశ్వరుడు సంపూర్ణంగా వరాలు ఇస్తాడో లేదో, ఎవరికెఱుక? అటుచూచినా, ఆభక్తిలోని పటిష్ఠత, నిష్ఠ ఎంతో ప్రధాన పరికరాలు. అవి పెరిగినకొలది భక్తుని మనసులో నేను ప్రతిపాదించిన త్రివిధసూత్రం స్వయంస్థాపితంగా మిన్కుమిన్కుమంటూనే ఉంటుంది. అనగా, స్వయంకృషికి భగవంతుడు సులభలభ్యమైన మారుపదంకాదు అని.

విఘ్నేశ్వరమూర్తి కల్పనలోని ఒక అఖండసత్యం గ్రహించండి. కర్మను త్యజించని ప్రతిమానవుడు కార్యపరంపరలో ఇమిడి ఉంటాడు. (గీతప్రకారం కర్మను త్యజించవలసిన ఆవశ్యకతలేదుకూడ.) ఆ వరుసన సవ్యమైన ప్రారంభం తలపెట్టాలిగదా. అంతేకాదు సాధారణంగా కార్యనిర్వహణలో ఎన్నో అడ్డంకులు వస్తాయి. కొన్ని ముందే ఊహించదగినవి, మరికొన్ని అనూహ్యములైనవి. చేతనయినంతవఱకు వీటిని అన్నింటిని దూరదృష్టిలో ఆకట్టుకొని, ఆ అవరోధకశక్తులను అణచేప్రయత్నం ప్రతివ్యక్తి చేయవలసిఉంటుంది. సకల పరిస్థితులలోను పూజా ప్రథమత్వం, విఘ్నాలను రూపుమాపుతాడన్న బిరుదుగల విఘ్నేశ్వరుడు ఈ ప్రకృతిసత్యాలకు అనాదిగా వస్తున్న అర్థకల్పన అని – స్వల్పజ్ఞానిని – నా ప్రతిపాదన.✪

# శ్రీదేవి

కమలిని శ్రీమాలిని సీమంతిని పూబంతిని
సుకేశిని సుమధుర భాషిణి సుమాంజలిదే శ్రీదేవి ||

కుంకుమ పూలసుగంధి శ్రీ కాశ్మీర శిరోమణి
కర్పూరపు కోమలివి శ్రీనగరవాసివి
సుహాసిని సుందరీ శ్రీ చక్రధారిణీ
సుమాంజలిదే శ్రీదేవి సుమాంజలిదే ||

శ్రీశైల శిఖర మల్లికవి సింహాచల సంపెగవి
ఇంద్రకీల నీలిగోరింటవి పాపికొండల పంకజానివి
నాగలింగ మొగలివి కొండమల్లెల పారిజాత
సుమాంజలిదే శ్రీదేవి సుమాంజలిదే ||

ముద్దులొలుకు ముగ్ధ మధుర ప్రేమ మీనాక్షి
కులుకులొలుకు కాంత కలల కంచి కామాక్షి
తేనెలొలుకు వెన్నెల వాణి కన్యాకుమారివి
కైవల్యదాయినీ సొగసులాడి శ్రీలక్ష్మి
సుమాంజలిదే శ్రీదేవి సుమాంజలిదే ||

– సాయి లక్ష్మి,
Lexington,KY.

# మా కాశీ యాత్ర

–కొమరగిరి అన్నపూర్ణ

సమీక్ష:

పుస్తకాలను సమీక్షించడంలో ముఖ్య ఉద్దేశ్యం ఆ పుస్తకంలో ఉన్న మంచి చెడ్డలను విశ్లేషించడం. కాని నేను ఈ మధ్య చదివిన ఈ పుస్తకాన్ని సమీక్షించడంలో ఉద్దేశ్యం నేటి మన కుటుంబ వ్యవస్థలోని మంచి చెడ్డలని ఎవరికి వారే విశ్లేషించుకొనడానికి ఒ అవకాశం కల్పించడం.

శ్రీమతి బండారు విమల శ్రీ రామచంద్రరావుగారు ఇచ్చిన ఈ చిన్ని పుస్తకం (సుమారు 100 పేజీలు) నేను చదవడం మొదలు పెట్టిన దగ్గరనుండి విడిచి పెట్టకుండా పూర్తి చేసిన పుస్తకం. ఆంధ్రా వెళ్ళి వచ్చినా, ఆంధ్రా గురించి మాట్లాడినా దొర్లే ముఖ్య విషయాల్లో అక్కడ 'దారిద్ర్యం' ఎలా తగ్గించగలం అనేది ఒకటి. అయితే దారిద్ర్యం చాలా రకాలు. నేటి సమాజంలో అతి వేగంగా పెరుగుతున్న దారిద్ర్యం సాంఘిక దారిద్ర్యం. చిన్న చిన్న కుటుంబాలగా విడిపోయి మనుషులు నేటి సమాజంలో మనుగడ సాగించడం. ఇతరులతో తమ తమ సంబంధ బాంధవ్యాలను వ్యాపారసరళిలో చూడడం. ఒకే ఊరులో ఉన్నా బంధువులు స్నేహితులు దూర దేశాలలో ఉన్న వారి వలె కలవకుండా ఉండడం లాంటివి సాంఘిక దారిద్ర్యానికి చిహ్నాలు. ఆర్థిక దారిద్ర్యం తగ్గుతున్నకొద్దీ సాంఘిక దారిద్ర్యం పెరుగుతుంది. ఆ రెండింటి వ్యత్యాసాల మేరకు మనిషి లోఅసంతృప్తి పెరుగుతుంది. 'మా కాశీయాత్ర' పుస్తకం నేడు ఆర్థికంగా సుసంపన్నమైన ఒ కుటుంబం, సాంఘిక దారిద్ర్యాన్ని దరిచేరనీయకుండా దూరంగా ఎలా ఉందో, ఉండాలో, అన్నదానికి ఒ చక్కనైన ఆచరణీయమైన ఉదాహరణ. క్లుప్తంగా ఈ పుస్తకం ఒ స్వంత విషయం. బండారు వారి కుటుంబానికి మూల విరాట్టు వంటి వారి తల్లి గారి మరణానంతరం ఆమె పిల్లలు అందరూ కలిసి కాశీ ఎలా వెళ్ళారు, ఏమేమి చేసారు, ఏమేమి చూసారు అన్నది ఇతి వృత్తం. ఆమె కొడుకులు, కోడళ్ళు, కూతుళ్ళు, అల్లుళ్ళు, మనుమలు, మనుమరాళ్ళు, ముని మనుమలు, ముని మనుమరాళ్ళు దగ్గరలో ఉన్నవాళ్ళు, దూరదేశాలలో ఉన్నవాళ్ళు ఆమె తమకు ఎంత దగ్గరగా ఉందో తెలిపే, ఊహాచిత్రాలు, ఉదంతాలు, ఉదాహరణలతో పుస్తకం నిండిపోయింది.

మనుషుల్ని కదిలించడం రచన ముఖ్య లక్షణం. ఈ పుస్తకం ఆర్ద్రతని ఆవిష్కరించి చదువరులని కదిలిస్తుంది. ఆర్థిక దారిద్ర్యానికి, ఆంధ్రాకి దూరంగా ఉన్న పాఠకులు ఈ పుస్తకంలోని వృత్తాంతం ద్వారా తమ ప్రయత్నంలో స్నేహితులకు, బంధువులకు మరింత సన్నిహితులై సాంఘిక దారిద్ర్యాన్ని దూరంగా ఉంచుకో గలరని ఆశిస్తున్నాను.

● కథానిక

# పిలక



– గోపాలుని
జయరాజ చంద్ర

పువ్వులకు రేకులెంత అందాన్నిస్తాయో బాల్యంతోబాటు తలమీద జుత్తు కూడా బాలలకు అంతే అందాన్నిస్తుంది. అటువంటి బాల్యాన్ని భ్రష్టు పట్టించడానికి గోచీలు కట్టి నిలబడిన ఆరడుగుల ఆ'గ్రహం' బంధుత్వమే తాతయ్య. కొందరు పిల్లలు తల్లిగండానో తండ్రి గండానో పుడితే బాల వెంకటేశ్వర ప్రసాదు తాత గండాన పుట్టాడు.

తాతయ్య కళ్ళన్నీ ముద్దుముద్దుగా పిలవబడే వెంకాయ్ తలమీదే కాపుర ముంటాయి.

ఆ వూళ్లో తాతయ్య భుజం మీద కండువాలా తిరుగుతుంటాడు కొండయ్య.

కొండయ్య కత్తిగాట్లు రుచిచూడని బాల్యం అరుదుగా అగుపిస్తుంది ఆ వూళ్లో –

'ఈ ఒక్కసారికీ వొదిలెయ్ తాతయ్యా! రేవు బళ్ళో జరగ బోయే సాంస్కృతిక పోటీల్లో వున్నాను తాతయ్యా,' ప్రాధేయ పడ్డాడు వెంకాయ్ తాత వెనకాల జేరి.

'నన్ను విసిగించకుండా ముందిక్కడి నుంచి వెళ్ళరా' కసురుకున్నాడు.

తాతయ్య ఆగ్రహానికి ఉగ్రరూపా నికి అవాక్కయిపోయాడు వెంకాయ్. బిక్కుబిక్కుమని దిక్కులు చూస్తూ గది మూలనక్కి నిల్చున్నారు ఎది రించే ధైర్యం లేక.

ఇంతలో సుభద్రమ్మ వచ్చి తాతయ్య చేతికి కొన్ని కాగితాలు ఇచ్చి వెళ్ళి పోయింది. వెళ్ళేటప్పుడు వెంకాయ్ కళ్ళలోకి దైన్యంగా చూసింది.

కాగితాల్ని భద్రంగా మడిచి చంకలో పెట్టుకున్న తాతయ్య – 'చూడు కన్నా! మంచి ఘడియ చూడంగానే కొండిగాడికి కబురెడతాను మారాం చేయకుండా చేయి చేసుకోవాలి! తెలి సిందా!' అన్నాడు అనునయంగా.

'పందూ! కాన్నా! అంటూ ముద్దు ముద్దుగా చెక్కించేస్తాడు ముసలోడు' మనసులోనే తిట్టుకున్నాడు వెంకాయ్.

అదిగ్రహించిన తాతయ్య 'ఏంట్రోయ్' పెదిమలాడుతున్నాయి శబ్దం మాత్రం వినపడటంలేదు' అన్నాడు కళ్ళజోడు లోంచి మనవడి వంక చూస్తూ.

'అబ్బే! ఏంలేదు తాతయ్యా! నీ చేతిలో ఆకాయితాలేంటా? అని ఆలో చిస్తున్నానంతే' అన్నాడు ముఖం నిండా నవ్వు పులుముకుని.

'ఇది పంచాంగంరా పిచ్చి సన్నాసీ! పంచాంగం' అన్నాడు. కాగితాల కట్ట చూపిస్తూ. ఆ సమయంలో గర్వం తొంగి చూస్తోంది తాతయ్య ముఖంలో.

అదే అదనుగా తీసుకున్న వెంకాయ్ చిన్నగా అడుగులో అడుగేసుకుంటూ మళ్ళీ తాతయ్య దగ్గరకొచ్చి –

– తాతయ్యా ! ప్లీజ్! ఈ ఒక్క సారికే టౌనులో చేయించుకుంటావే!' పాతపాటవే కంటిన్యూ చేసాడు తన చిన్నారి చేతుల్ని తాతగడ్డం క్రింద వుంచి.

కానీ తాతయ్య చూపులన్నీ పంచాంగం మీదనే ప్రసరిస్తున్నాయి. అది భరించలేని వెంకాయ్ తాతయ్యా అన్నాడు అసహనంగా.

'ఊ! ఏంటిరా మళ్ళీ గొడవ' ఈసారి తాతగొంతులో వ్యంగ్యం. 'అక్కడైతే గిర్రుగిర్రున రంగులరాట్నం మల్లే తిరిగే కుర్చీల్లో కూర్చోబెట్టి చేస్తారంట' చేతి వేళ్ళని గాలిలో గుండ్రంగా తిప్పుతూ కొత్త ప్రయత్నం చేసాడు వెంకాయ్.

అయినా తాత నిర్ణయంలో ఏమాత్రం మార్పులేకపోగా 'కావా లంటే వచ్చే దారం సంతలో పావలా యిచ్చి రంగులరాట్నం తిరుగుదువు గానిలే' అంటూ మనవడి ప్రయత్నం మీద నీళ్ళు జల్లాడు.

అయినా పట్టు వదల్లేదు వెంకాయ్ 'కరెంట్ మీద చేస్తారంట తాతయ్యా అసలు చేసినట్లే తెలవదంట కుర్చీయే తిరుగుతుందంట' ఏదో కొత్త విషయం చెప్పినట్లు చెప్పాడు.

'భడవకానా! బాగా మాటలు నేర్చా వురా! నువ్వు. ఇందాకటి నుంచీ చూస్తున్నాను. టౌను టౌనని బెక బెకమంటూ అరుస్తున్నావు కప్పలా! టౌన్లో చేయించుకుంటే రోగాలొస్తా యని నాన్న చెప్పలా? అక్కడ శుభ్రం తక్కువంట పైగా మీ నాన్న క్కూడా మిలట్రీలో బుర్రమీద బొచ్చేబొర్లించే చేస్తారంట' హుంకరించాడు తాతయ్య.

వెంకయ్యలో నదురు బెదురు లేక పోగా – టౌన్లో వాళ్ళందరూ మన వూరొచ్చి కొండయ్య తగ్గరే చేయించు కుంటున్నట్లు చెప్తావేంటి తాతయ్యా' అని సమాధానం చెప్పి తాత కళ్ళల్లోకి సూటిగా చూశాడు.

'ఈ మాటలేకేం కానీ బుద్ధిగా వెళ్ళి పడుకో. రేప్పొద్దున్న ఏడూ నలభై రెండుకల్లా రమ్మనమని రంభతో కబు రెడతానులే! చాలా దివ్యంగా వుంది ముహూర్తం. తలెంత మాసిపోయిందో చూడు' అన్నాడు చేతికర్ర సాయంతో లేస్తూ.

'తాతయ్యా నా అవమాన సభకి రంభ కూడా ఎందుకులే' నసిగాడు వెంకాయ్

'చాల్లేరా అందగాడా! సంబడం చాలుగానీ పోయి పడుకో! వెంకాయ్ అక్కడి నుంచి కదలకుండా చలికా లంలో జుత్తు ఆలస్యంగా పెరుగు తుందని మా సైన్సు మాస్టారు చెప్పారు అన్నాడు.

"అయితే పంటలు తాత గొంతులో రుసడింపు.

'మరి ఈ మధ్యనే గదా! నేను చేయించుకుంది' అని రెండు వేళ్ళ తోటీ తన తలవెంట్రుకల్ని నిటారుగా నిలబెడుతూ చూపించాడు వెంకాయ్.

'ఏడిశాడు! వాడి సైన్సంతా ఈ పంచాంగంలో ఎవ్వడో రాసేశాను కానీ, వాడ్ని కూడా తీసుకునిరా! మన కొండి గానికి వేసేస్తాను కసి దీర్చేసుకుం టాడు' అని మనవడి వంక తీక్షణంగా చూస్తూ నడుచుకుంటూ పెరట్లోకి వెళ్ళిపోయాడు.

తాతయ్య అటువెళ్ళిపోగానే లోప లికెళ్ళి తన తల్లిదగ్గరచేరి మారాం చేయసాగాడు వెంకాయ్. తాతయ్య పోకళ్ళు తెలిసే నివేరకం కాదుగ దరా! నోరుమూసుకుని చేయించుకో వాల్సిందే తప్పదు' అని సముదాయిం

న్యూ జెర్సీ కథల పోటీలో
రూ 1000లు
బహుమతి పొందిన
కథ

పిండి తల్లి. కొండయ్య మిషన్‌తో తలంతా దువ్వేస్తాడని అతని దగ్గర చేయించుకున్న మర్నాడు క్లాసు పిల్లలంతా గోల చేస్తుంటారని కళ్ళనీళ్లు పెట్టుకున్నాడు వెంకాయ్. ఆమె తన నిస్సహాయతను వెళ్ళబుచ్చింది.

ప్రొద్దున్నే నిద్రలేచిన వెంకాయ్‌కి వీధి గుమ్మం లోంచి లోపలికొస్తున్న కొండయ్య కనిపించాడు.

తిన్నగా వేపచెట్టు క్రింద సెటిల్ అయ్యాడు కొండయ్య. చంకలో పొది తీసి నేలమీద పెట్టి లోపల పనిముట్లను తనచుట్టూ గుండ్రంగా పరిచాడు.

అది చూస్తున్న వెంకాయ్ మనసులో అలజడి ప్రారంభమయింది. నిస్సహాయంగా కిటికీలోంచి చూస్తూ నిలబడ్డాడు.

అకస్మాత్తుగా వెంకాయ్ భుజం మీద ఏదో బరువుగా పడేటప్పటికి వులిక్కిపడి చూశాడు. ఓ చెయ్యి వుంది. ఇంకాస్త తిరిగి చూస్తేగానీ చెయితాలూకు తాతయ్య కనబడలేదు. వెలిసిపోయిన చొక్కానిక్కరూ మనవడికిచ్చి త్వరగా మార్చుకుని వెళ్ళి కూర్చోమని ఆర్డరేసి వెళ్ళిపోయాడు.

వెంకాయ్‌కి వుక్రోషం ముంచుకొచ్చినా చేసేదిలేక తాతయ్య చెప్పినట్లు చేసి కొండయ్య ముందెళ్ళి నిలబడ్డాడు.

ఆదేశాల కోసం ఎదురుచూస్తున్న కొండయ్య వీరజవానులా వెంకాయ్ తలని ఒక్క వుదుటున గుంజాకుని తన వొళ్లో గుచ్చుకున్నాడు.

కొండయ్య వొళ్లో వెంకాయ్ శిరస్సు వధ్యశిల మీద తొండలా వుంది.

కాసేపటి తర్వాత క్లిక్...క్లిక్.. మన్న శబ్దం వినబడింది వెంకాయ్‌కి. నల్లని తుమ్మెద రెక్కల్లాంటి తన వెంట్రుకలు నేలరాలడం తెలుస్తోంది అతనికి. ఆవుకోలేకపోయాడు. అంతే...' ఘోరం తాతయ్యా..! అని అరవడానికి ప్రయత్నం చేసి విఫలుడయ్యాడు.

'కదలకండి బాబూ తెగుద్ది' అని తలను ఇంకా గట్టిగా అదిమి పట్టుకున్నాడు కొండయ్య.

వెంకాయ్ మనసంతా చిందరవందరగా వుంది. జుత్తు పోతోందనే బాధ వొకప్రక్కనయితే మరొకప్రక్క కొండయ్య తొడల మధ్య నుంచి విరజిమ్ముతున్న దుర్గంధాన్ని భరించలేకుండా వున్నాడు.

కాసేపటి తర్వాత కత్తెర ఆడించడం ఆపేశాడు కొండయ్య. తలపైకి తీసి చేతికో పగిలిన అద్దం ముక్క ఇచ్చాడు వెంకాయ్‌కి.

'అబ్బాయిగారూ సరిగా చూసుకున్నారా?' అడిగాడు కొండయ్య.

'ఏం మిగిలిందని చూసుకోడానికి' పొడిపొడిగా వుంది వెంకాయ్ సమాధానం.

'ఇదంతా మామూలే గదండీ తమరు మోర కొంచెం పైకెత్తండి' అన్నాడు కొండయ్య.

'తొందరేంటి కొండాయ్' వెంకాయ్ సమాధానంలో విసుగు ధ్వనించింది.

'అవతల తాతయ్యగారు చూపులతోనే చుట్ట అంటించుకుంటున్నారండీ' అని అన్ని కోణాల నుంచీ వెంకాయ్ తలని పరీక్షించిన పిదప చేతిలో వున్న కత్తెర, దువ్వెన్న కింద పారేసాడు కొండయ్య. వెంకాయ్ తలని తిరిగి కాళ్ళ మధ్య బంధించాడు. వెంకాయ్ ఇంకా పూర్తిగా వూపిరి పీల్చుకోలేదు.

చిక్...చిక్... మని ఏదో వల్పటి శబ్దం వినిపించింది. తల తిప్పి చూద్దామంటే.. ఊహు...కదలందే. పట్టకారులోపట్టులా ఇరుక్కుపోయింది. వెంకాయ్ తలని మిషన్‌తో చెక్కేసిన తర్వాత అలిసిపోయిన కొండయ్య చేతిలో మిషన్ కింద పడేసాడు. కాళ్ళు పట్టుసడలించాడు. తలపైకెత్తిన వెంకాయ్ ముఖానికి పట్టిన చమటని చొక్కాతో తుడుచుకున్నాడు.

'బాబు తమరింక ఎల్లొచ్చండీ తన వెళ్ళి తమ్ముడిగారిని పంపండి' అన్నాడు కొండయ్య.

అది గమనించిన తాతయ్య 'హోరే శీనుగా' అని కేకేశాడు. పక్కనే ఆడుకొంటున్న శీను పరుగెత్తుకుంటూ తాతయ్య దగ్గరకొచ్చాడు. 'అటెళ్ళి కూర్చొని క్రాఫ్‌యించుకోరా' వేపచెట్టు వైపు చూపించాడు. తాతయ్య.

అంతా గమనిస్తూనే వున్నాడు వెంకాయ్. తనతోపాటు బంగారం వంటి తమ్ముడి తల కూడా నాశనం కాబోతోంది. ఏదో ఒకటి చేసి ఈ దుర్మార్గం ఆపాలి. పాదరసంలా పని చేస్తోంది వెంకాయ్ బుర్ర. అంతే చటుక్కున పరుగెత్తుకుంటూ వెళ్ళి దగ్గర్లో వున్న కొబ్బరిచెట్టు ఎక్కేసాడు వెంకాయ్. అతని వంక ఆశ్చర్యంగా చూశాడు కొండయ్య. వెంకాయ్ చెట్టు ఎందుకు ఎక్కిందీ అర్థం కాలేదతనికి. పడతావేమోకిందకి దిగమన్నాడు తాతయ్య.

అరిచిగీపెట్టినా దిగను పొమ్మన్నాడు వెంకాయ్. 'లేచి వొచ్చావంటే నాలుగు తగిలిస్తాను తెలుసా? గట్టిగా అరిచాడు తాతయ్య.

'తమ్ముడి తలమీద కత్తి పడిందో కిందకి దూకి చచ్చిపోతానంతే. ఆ...! నా మీద వొట్టే' బెదిరించాడు వెంకాయ్. ఏం చేయాలో పాలుపోక అచేతనంగా వుండిపోయాడు తాతయ్య.

అది అనువుగా తీసుకున్న వెంకాయ్ 'నన్ను చేసిన ఆగం చాలు. వాడి తలను కూడా ఎందుకు నాశనం చేస్తారు. దుర్మార్గం ఆపకపోతే ఖచ్చితంగా దూకేస్తాను' బెదిరింపులో బలం పెరిగింది.

కొడుకు మాట వినబడి వంటింట్లో పనిచేసుకుంటున్న తల్లి ఆదుర్దాగా పరుగెత్తుకుంటూ వచ్చి దోడ్లో నిలబడింది. అది గమనించిన తాతయ్య తల అటు తిప్పి చూశాడు. ఆమె చూపులు అర్థిస్తున్నట్లుగా వున్నాయి. అయినా తాతయ్య మొండిగా లేచి నిలబడబోయాడు. రౌద్రంగా వుంది రూపం. జరగబోయేది పసిగట్టిన కొండయ్య 'అయ్యగారూ' అని కేకేశాడు. అందరూ అటు తిరిగి చూశారు.

పసి మనసు కట్టబడినట్టుంది. తమరు చేసింది చాలయ్యా చాలు అనేసి చకచకా ఆడుగులేసుకుంటూ వెళ్ళి పొదిలోని మిషనూ, కత్తెర చిన్నవ్వుతో బాలోపడేశాడు. ఈ హఠాత్పరిణామానికి వెంకాయ్ ముఖం వెలిగిపోయింది.

తిరిగి వెనక్కి నడుచుకుంటూ. వచ్చిన కొండయ్య 'శీను బాబూ తమరెళ్ళి ఆడుకోండి. టౌన్లో వున్న మా అబ్బాయి వచ్చి మీకు అందంగా క్రాఫింగు సేస్తాడు! అని అభయమిచ్చాడు.

LOVE IS BLUE

My hopes reach the peaks
of the far blue mountains which
kiss the azure sky.
The sky holds many moments of
gladness.
The shine on your face reflects
this gladness.
Behold those twinkling blue eyes -
First hope, then liking
And then love, infatuation and
Finally intoxication -
As I pour the blue wine
upto the brim, the surf matches
that of the blue sea -
Raises waves which tend to
drown me full with your love.
Behold your blue gown
amid the blue lights.
As you draw near me,
blue thoughts endear, deeper than
the blue mountains, the blue sky
and the blue sea.
My heart whispers 'Love is blue'.

- Bulusu Lakshman
Edison, NJ.




- **22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED
With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
- **CHAINS, COINS etc.**
- **PEARLS • CORAL**
- **JADE • GARNET**
- **CRYSTALS etc.**

- **FASHION JEWELRY SETS**

(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

## NU DESIGNS

**Where Creativity Blooms!**
**Parsippany, NJ**

**Professional Decorating Service for Weddings, Parties & Special Occasions**

***Wedding Mantapams**
***Distinctive Arches & Props**
***New Innovative Fresh Floral Design**
***Unique Hall & Stage Decorations**
***Custom Silk Floral Designs**
***Balloon Arches and Centerpieces**
***Customized Gifts**

****Specialized Decorations & Favors for: Sweet 16, Anniversaries, Bridal & Baby Showers****

***Unbeatable Wedding & Reception Packages Available***
Experienced decorator and designer to guide you in making your special event really SPECIAL!
Call Malini Chandrasekhar **(201) 884-0885**



# శ్రీ దామెర్ల రామారావు – శతజయంతి – శ్రద్ధాంజలి

– శైలజ సోమయాజుల, Colorado Springs, CO.

ఆంధ్రదేశంలో ఒకప్పుడు దామెర్ల రామారావు గారి పేరు విననివాళ్ళు ఉండేవారుకాదు. ఈరోజుల్లో ఆయన పేరే ఎవ్వరికీ తెలియడంలేదు. అది మన దురదృష్టం. ఆయన ఒక కళాకారుడు, చిత్రకారుడు, చరిత్రకారుడు. కళకోసమే జన్మించి కళకే అంకితం అయిన మనిషి, తెలుగువారిలో కళ, సంస్కృతి అభివృద్ధి చేయడానికి దేవుడు పంపించిన 'వరం' ఆయన!!

ఆంధ్ర నడిబొడ్డు, గోదావరితీరాన, రాజమండ్రి పట్టణంలో దామెర్ల కుటుంబంలో మార్చి 8, 1897లో ఆయన జన్మించారు. ఆయనకి ముగ్గురు అన్నదమ్ములు, నలుగురు అక్కచెల్లెళ్ళు. చిన్నప్పటినించి ఆయనకి బొమ్మలుగీయడంలో సరదా ఉండేది. ఎప్పుడు సమయం దొరికినా, ఏదోఒక బొమ్మ గీస్తూనే ఉండేవారు. ఆయనకి పది సంవత్సరాల వయస్సులో ఆయన మేనమామగారు బహుమతిగా ఇచ్చిన వాటర్ కలర్ సెట్‌తో ఆయనలోని 'కళాకారుడు' మేల్కొన్నాడు. ఈ వ్యాపకంతో ఆయన చదువు కూడా దెబ్బతింది.

ఆయనకి 14 సం|| వచ్చాక, అన్నగారు ప్రొ. దామెర్ల వెంకట్రావు గారు, అప్పుడు రాజమండ్రి కాలేజీ ప్రిన్సిపాల్, కళాకారుడు అయిన ప్రొ. ఒ.జె. కేలోడ్రికి రామారావుగారిని పరిచయం చేశారు. ఆయనే రామారావు గారిలోని కళకి ఒక దారి చూపించారు. కేలోడ్రి గారి ప్రోత్సాహంతోనూ, తండ్రిగారి ఆశీర్వాదంతోనూ రామారావు గారు తన 18వ ఏట జె.జె. స్కూల్ ఆఫ్ ఆర్ట్ , బొంబాయి లో ఆర్ట్‌లో విద్యాభ్యాసం సాగించారు. ఆయన నైపుణ్యం చూసి స్కూలువారు 3వ సం|| ఎడ్వాన్సు క్లాసులో చేర్చుకున్నారు. ఎన్నో స్కాలర్‌షిప్పులు, బహుమతులతోపాటు 'మేయో మెడల్' కూడా సంపాదించుకున్నారు. ఒక సంవత్సరం అక్కడే ఉండి పోస్టు గ్రాడ్యుయేట్ చదువు సాగించి 1920 మొదట్లో అక్కడనించి వెనక్కి వచ్చేశారు.

బొంబాయిలో చదువుకుంటున్న రోజుల్లో ఆయన దేశం నలుమూలలా ప్రయాణంచేసి ఎలిఫెంటా గుహలు, అజంతా, ఎల్లోరా గుహలు, కార్లె, నాసిక్‌లాంటి ప్రదేశాలలోని శిల్పకళని, సంస్కృతిని, ఢిల్లీ, ఆగ్రా, ఫతేపూర్ సిక్రీ పట్టణాలలోని భవన నిర్మాణ నైపుణ్యాలని అవగాహన చేసుకున్నారు. చదువు ముగియగానే సెలవలకి ఆయన గుజరాత్ వెళ్ళారు. అక్కడే ఆయన తన మొట్టమొదటి 'ఆర్ట్ ఎగ్జిబిషన్' ని ప్రదర్శించారు. కొన్ని చిత్రాలని కూడ అమ్మగలిగారు. భావనగర్ భవనం దర్శించి, అప్పటి రాజకుమార్ ఆఫ్ భావనగర్ గారి చిత్రాల్ని కూడా వేశారు.

దక్షిణామూర్తి విద్యాలయం ప్రారంభోత్సవ సందర్భంలో మొట్టమొదటిసారిగా శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్‌తో పరిచయం సంపాదించుకున్నారు. ఠాగూర్ గారి చూపులు, ముఖ కవళికలు రామారావు గారి మనస్సుని ఆకట్టుకున్నాయి. అక్కడికక్కడే 10 నిముషాలలో ఠాగూర్ గారిని పెన్సిల్ స్కెచ్ వేశారు. ఠాగూర్ గారు రామారావు గారి నైపుణ్యాన్ని గుర్తించి, మెచ్చుకుని, ఆ స్కెచ్ కావాలని కోరారు. కాని రామారావు గారు నిరాకరించారు. ఆ స్కెచ్ ఇప్పటికీ రాజమండ్రి ఆర్ట్ గేలరీ లో ఉంది.

1920 సం|| చివరిలో ఆయన ప్రయాణాలు ముగించుకుని, జీవితం అంతా కళకే అంకితం చేద్దామన్న ఉద్దేశంతో స్వగృహంలో స్థిరపడదామన్న ఉద్దేశంతోనూ రాజమండ్రి తిరిగివచ్చారు. కలకత్తాలోని ఇండియా సొసైటి ఆఫ్ ఒరియంటల్ ఆర్ట్‌కి వెళ్ళినప్పుడు 1921 లో అక్కడ నందలాల్ బోస్, ఠాగూర్ గార్ల సత్సంగత్వం ఆయనలోని కళకి మరింత ప్రోత్సాహంతోబాటు, పట్టుదలని కూడా ఇచ్చింది. అక్కడ ఆయన పెయింటింగ్ "ఋష్యశృంగ కాప్టివేషన్ " కి వైస్‌రాయ్ బహుమతితోబాటు ఆయన పరిచయం కూడా లభించింది.

1922 కల్లా ఆయన తన ఊహలని, ఉద్దేశాలని కార్యరూపంలో పెట్టసాగారు. అదే సంవత్సరంలో ఆయనకి సత్యవాణి గారితో పెళ్ళి జరిగింది. ఆమె ఆయన పైంటిగ్స్‌కి సబ్జెక్టేకాక, ఆయన శిష్యురాలు కూడా అయింది. ఆయన ప్రారంభించిన ఆ చిన్న స్కూలులో ఆమెతోబాటు ఆయన సోదరి బుచ్చి కృష్ణమ్మగారు, వరదా వెంకట్రావుగారు, చామకూర సత్యనారాయణ గారు కూడా చిత్రాభ్యాసం సాగించారు.

తరువాత మూడు సంవత్సరాలు ఆయన జీవితం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగింది. గుర్రబ్బండి నుండి రైలుబండి వరకు అన్నట్టు అతివేగంగా సాగింది. ఆయన ప్రతిరోజూ ఎంతో క్రమశిక్షణతో గడిపేవారు. తన జీవితలక్ష్యం సాధించాలనే ఉద్దేశంతో ఆరోగ్యం గురించి చాలా శ్రద్ధ తీసుకునేవారు. రోజంతా పెయింటింగ్ లు వేస్తూనో, స్కెచ్‌లు వేస్తూనో గడిపేవారు. తీరిక సమయంలో బంధువులతో, స్నేహితులతో గడిపేవారు. విశ్రాంతి సమయంలో తన రెండవ ప్రాణం అయిన సంగీతం వినడం, పాడడంతో గడిపేవారు. మొదటి ప్రాణం చిత్రలేఖనం, రెండవ ప్రాణం సంగీతం. ప్రాణంలో ప్రాణం సత్యవాణి-- ఎంత అదృష్టవంతులు.

అతి తక్కువ సమయంలోనే ఆయన చిత్రకళని రాష్ట్రం, దేశమే కాక ప్రపంచం అంతా గుర్తించసాగింది. 1923-24లో బ్రిటిష్ ఎంపయిర్ ఎగ్జిబిషన్ ఎట్ వింబర్లీ, కెనెడియన్ నేషనల్ ఎక్జిబిషన్ ఎట్ టొరాంటోలోనూ ఆయన పెయింటింగ్‌లు ప్రదర్శించబడ్డాయి.

ఆ పెయింటింగ్‌లు తిరిగి భారతదేశం రాకముందే స్మాల్‌పాక్స్ జబ్బుతో ఆయన అకస్మాత్తుగా అకాలమరణానికి గురి అయ్యారు. అది ఫిబ్రవరి 6, 1925 న జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఒక మేధావిని, ఒక గొప్పవ్యక్తిని కోల్పోయింది. అప్పటికి ఆయన వయసు 28 సం|| మాత్రమే!

ఆ కొద్దికాలంలోనే ఆయన వాటర్ కలర్ ( వాష్ ఆర్ట్ ) లోనే కాక, ఆయిల్ కలర్ పెయింటింగ్‌లు, చార్‌కోల్ పెన్సిల్ స్కెచ్‌లు కూడ వేశారు. 34 పూర్తి చేసిన ఆయిల్ పెయింటింగ్స్, 129 వాటర్ కలర్ పెయింటింగ్స్, 250 పెన్సిల్ స్కెచ్‌లు, 26 పుస్తకాలనిండా మనిషి ఆకృతులు, భంగిమలు, ఇంకా ఎన్నో విడివిడి కాయితాలనిండా బొమ్మలు, ఇంకా పూర్తికాని చిత్రాలు, స్కెచ్‌లు, ఇలా ఇంకా-ఎన్నో!! ఆయన ఒకవిధమైన పద్ధతిని అభ్యసించలేదు; అనుసరించలేదు. వివిధ పద్ధతులని, తీరులని అవగాహన చేసుకుని తనదైన ప్రత్యేక పద్ధతిని సృష్టించుకున్నారు. తన చిత్రాలలో మోరల్ బ్యూటి, హ్యూమన్ డిగ్నిటీని చూపించారు. మొదట్లో ప్రకృతి దృశ్యాలని చిత్రించినా, తరువాత భంగిమలని, ఆకృతులని చిత్రించసాగారు.

ఆయన పూర్తిగా ఆంధ్రీయుడు. తెలుగువాడిని, భారతీయుడిని అని చెప్పుకోవడానికి ఆయన ఎప్పుడూ సిగ్గుపడలేదు; సంకోచించలేదు. ఎప్పుడూ తెల్లని షర్టు, ధోవతి, కండువాతోబాటు శాలువా ఒక భుజంమీద ధరించేవారు. చిన్న నల్లటి బొట్టుతో, నల్లటి ఉంగరాల జుట్టుతో, చురుకైన కళ్ళతో, వంపుతిరిగిన కనుబొమ్మలతో, తెలుపురంగులో హుందాగా ఉండేవారు.

కొన్ని చిత్రాలను ఊహాగానంతో వేసినా, కొన్ని చిత్రాలలో తన మనస్సుకి దగ్గరయిన తనజీవితంలో జరిగిన ఘట్టాలకి ప్రాణంపోశారు. "పుష్పాలంకారం" అన్న చిత్రంలో గర్భిణీ స్త్రీలకు చేసే ఉత్సవం-చిత్రం ఆయన జీవితంలో జరిగినదే! ఆ చిత్రంలోని స్త్రీ ఎవరో కాదు. ఆయన భార్య సత్యవాణి గారే! ఆమెని తెలిసిన వారు ఆవిడ రూపురేఖలని ఆచిత్రంలో సులువుగా గుర్తించగలరు. దురదృష్టవశాత్తు 2 సం|| అబ్బాయిని వారు కోల్పోయారు. చేయి తిరిగిన పనితనం-ఆడవారి చీరల ముడుతలలోనూ, ముఖభంగిమలలోనూ చూడగలం. ఆయన చిత్రాలలో అటు బెంగలీ ఆర్ట్, ఇటు గుజరాత్ శిల్పాల పోలికలు, అటు ఉత్తరదేశపు భవనాల నిర్మాణనైపుణ్యం చూడగలం. దక్షిణదేశపు మహాబలిపుర శిల్పాల నైపుణ్యం, తెలుగు ఆడపడుచుల కట్టు-తీరు చూస్తున్నకొద్దీ చూడాలనిపించేటట్టుగా ఉంటాయి.

రాజమండ్రిలో ఆయనపేర ఉన్న " ఆర్ట్ గేలరీ" ప్రస్తుతం ఆంధ్ర గవర్నమెంటు ఆధ్వర్యంలో ఉందికాని, వారు తగినంత శ్రద్ధ తీసుకుంటున్నట్టుగా కనిపించడంలేదు. ఆ గేలరీకి కావలసిన ఆదరణ, పోషణ లభించడంలేదు. ఆంధ్రదేశంలో కన్నా ఇక్కడ అమెరికాలోనే ఇంకా కొంతమంది ఆయన్ని తల్చుకుంటున్నాం.

ఆయన సతీమణి శ్రీమతి సత్యవాణిగారు ఆయన మలచిన దారినే అనుసరించి, డ్రాయింగ్ టీచర్‌గా రాజమండ్రి స్కూలులో రిటైరయి, ఈ మధ్యనే కొద్ది సంవత్సాల క్రితం కన్నమూసారు. ఆంధ్రులకి దేముడు ఇచ్చినట్టే ఇచ్చి మళ్ళీ తీసేసుకున్నవరం-శ్రీ దామెర్ల రామారావుగారు. 'అయ్యో తీసేసుకున్నాడే' అని కొన్నాళ్ళు ఏడ్చుకున్నాం, 'ఆహా! మనవాడు గొప్పవాడు' అని కొన్నాళ్ళు గొప్ప చెప్పుకున్నాం. కాని ఆయన మనకందించిన వరాన్ని ఎలా భద్రం చేసుకోవాలి అన్నది ఆలోచించడంలేదు.

☆☆ శ్రీ దామెర్ల రామారావు గారి స్మృతికి ఇది ఒక చిన్న ఉడతాభక్తి గా ☆☆

# Arya International Communications Corporation

ARYA COM ™

# Call India 59¢ Per Minute

**24 Hours / 7 Days a Week**

**$ 100 Prepaid Calling Card**

**ANY TIME / ANY DAY**

- *No Switching* • *No Monthly Fee*
- *No Minimum Usage Required*
- *Call From Any Phone To Any Number In INDIA*

Make check for $ 100 payable to **ARYA COMMUNICATIONS** and mail to the address below:

## *ARYA INTERNATIONAL COMMUNICATIONS CORP.*

261 Central Avenue, Jersey City, NJ 07307

Tel: (201) 792-9600 • Fax: (201) 792-9659

# 1-800-746-3920

*Wanted: Agents/Distributors*

**MAJOR MERGE OF THE TWO LEADING COMPANIES**

*Mr. SRINIVAS POLAVARAPU*
**PACIFIC CONTRACTS, INC.**
*PARSIPPANY, NEW JERSEY*

&

*Mr. VISHNU DEVNANI*
**INT'L TEL. & COMMUNICATIONS**
*JERSEY CITY, NEW JERSEY*

# Contemporary Telugu Poetry in India
## Translation by P.V.G.

Almost a decade passed since Dalith Poetry began to take shape and emerge as a powerful strain in Telugu literarture. The essential feature of this poetry is that these poets began to express their own feelings and experiences as authentic human beings transcending the categorizations that society has attributed to them. Their poetry gives us a glimpse of the 'inner states' of a vast number of our people whom the society did not try to understand till recently on their own terms. A collection of poems entitled ` chikkanavutunna pata` released in the beginning of 1995 would be an excellent introduction to get aquainted with Dalitha Poetry in Telugu. The following selections are from the most recently published poetry.

## దుర్భర సుఖం — పైడి తేరేష్ బాబు

## Unbearable Happiness — Pydi Theresh Babu

"అసలీ నేలమీద నీ ఆధిపత్యం ఏంటని ఎవళ్లయినా ప్రశ్నిస్తే --- ఈ దేశాన్ని మోస్తున్న మట్టి పొరలకింద పాటిపెట్టబడిన నా కోటానుకోట్ల సంతకాలను నిద్రలేపుతాను " అంటూ చాలా ఉద్రేక పూరితమైన కవిత్వం చేప్పే దళిత కవి, యువకుడు. మంచి కంఠంతో ఆ ఉద్రేకం ప్రవహించేటట్లు తన కవిత్వాన్ని పాడి వినిపిస్తాడు. ఈ మధ్యన అతని "హిందూ మహా సముద్రం" అనే కవిత కెసెట్ టేప్‌గా ప్రచురించాడు. విన దగిన గీతం. ఇతని రచనలు కావలసిన వారు ఈ చిరునామాకి వ్రాసి తెప్పించు కోవచ్చును: c/o Prannoy Chandra, 1-1-300/17/A/2, Ashoknagar, Hyderabad,A.P. (India)

మేల్కొవడం ఎంత సుఖం
రెప్పలమీద పేరుకుపోయిన జతడ్యాన్ని చీల్చేస్తూ
అంకాలెన్నో తెలీని నాటకానికి అలవాటుగా తెరతీస్తూ
జడిపించే కలల్లోంచి నవారు నేలల్లోంచి గురకల్లోంచి మరకల్లోంచి
మేలుకోవటడం ఎంత సుఖం!
అచేతనా మైదానాల్లో పొర్లాడే శిల్పాల్ని అక్కున చేర్చుకుంటూ
తాత్కాలికంగా చెదిరిన నవ్వుల్ని పునస్సమీకరించుకుంటూ
సోమరితనపు సరస్సులో అలా అలా ఈత కొడుతూ
మోకాళ్లదాక జారిన నాగరికతను మొలమీద బిగించుకుంటూ
మేలుకోవడం ఎంత సుఖం!
పాడుతూ పాడుతూ ఆపేసిన గీతాన్ని మళ్లీ జ్ఞాపకం చేసుకుంటూ
మానీమానని గంటులగాయాల్ని గడియారం ముళ్లతో మళ్లీ కెలుక్కుంటూ
జారుముళ్ల సిగల్లోంచి కాఫీకప్పు పొగల్లోంచి
ఉదయప్రసారాల్లోంచి శుష్కప్రచారాల్లోంచి
బాత్‌రూం మౌనంమీద బతుకు నగారా మోగిస్తూ
మేలుకోవడం ఎంత సుఖం
వేకువను హసిస్తూ వెలుతురును రచిస్తూ
ఇస్త్రీ చేసిన చర్మానికి పునరంకితమౌతూ
రాత్రంతా తిట్టిన వాణ్ని కళ్లకద్దుకుంటూ
మాలిన్యం వదలని మొహమ్మీద మర్యాదలు పులుముకుంటూ
మేలుకోవడం ఎంత సుఖం!
నోటి నవ్వులలోంచి నొసటి వెక్కిరింతల్లోకి
ఉద్యోగ భద్రతల్లోంచి వూసరవెల్లుల్లి పొర కాగితాల్లోకి
అన్నీ వుండి ఏమీలేని తనాల్లోంచి ఏమీలేకున్నా అన్నీ వున్న తనాల్లోకి
అద్దెకొంపల పాతివ్రత్యంలోంచి ఏడుగంటల ఇరవై నిమిషాల వ్యభిచారాల్లోకి
అవమాన కుహరాల్లోంచి ఆత్మగౌరవపు పునరావాసాల్లోకి
కటకటాల్లేని ఖైదుల్లోంచి జాగృత జన జీవితోత్సవంలోకి
నరాల తిరుగుబాటుల్లోంచి నగ్నప్రపంచ నిమ్నోన్నతాల్లోకి
మేలుకోవడం ఎంత సుఖం!

Waking up, oh what a pleasure
Tearing apart the immobility of my eyelids
Opening the curtain for a number of acts unknown
Out of threatening dreams, hard uncomfortable floors
Snoring sounds, dirty marks
Waking up, oh what a pleasure
Embracing sculptures lying around in lifeless fields
Recovering smiles that flash away quickly
Swimming over and over in the lake of laziness
Pulling up civility that dropped down to the knees
Waking up, oh what a pleasure.
Recalling again the song I stopped singing
Disturbing the hours of wounds that are not yet healing
With the thorny hands of the clock
Out of the lose hair-dos
Steaming vapors from coffe cup
Morning broadcasts and useless propagandas
Into the silence in a bathroom
Beating the drum of life
Waking up, oh what a pleasure.
Addressing the dawn and writing about the light
Rededicating life into the hardpressed skin
Paying respect to the one who abused all night
Smearing good sense over a face
That cannot get rid of its pollution
Waking up, oh what a pleasure
Out of smiling lips and sarcastic faces
Securities of a job, sheaves of thin papers
From having everything and nothing
Into having nothing and everything
From the prisons of rented apartments
Into the freedom at seven hours and twenty mintutes
From the interiors of dishonor
Into the mansions of self respect

From prisons with no bars
Into celebration of life of awakened people
From the rebellion of nerves
Into the ups and downs of the naked world
Waking up, oh what a pleasure.

## భ్రాంతి — Delusion


## వి. అర్జన్న — V.Arjanna

'పురిటివేదనలో పంచమవాదం' అనే వీరి మొట్టమొదటి రచనలోంచి తీసిన భాగం ఇది. పాఠకుణ్ణి స్పందించే పదాలు వాడుతూ, చతుర్వర్ణాలలో చోటులేని పంచముల భావాల్ని, అనుభవాల్ని సాహిత్యంలో ప్రవేశపెడుతున్న దళిత కవులలో ఒకరు డాక్టర్ వి.అర్జన్న. వీరి రచనలు ఈ చిరునామాకి వ్రాసి తెప్పించుకోవచ్చును: Dr. V.Arjanna, Reader in Anthropology, Government College, Rajahmundry, (A.P.)


ఓ దీపం ఓ ధూపం
ఓ పొయ్యి ఓ నెయ్యి
ఓ మంత్రం ఓ తంత్రం
ఓ వేదం ఓ నాదం
ఓ యుగం ఓ యోగం
ఓ బాక ఓ కేక
ఓ మేళం ఓ తాళం
ఓ తీర్థం ఓ శ్రాద్ధం
ఓ పిండం ఓ దండం
ఓ యాత్ర ఓ స్తోత్ర
గోళాలను కదల్చవు
గాలి నీరు మెదల్చవు
పదార్థాన్ని తాకని ప్రక్రియ
ఫలితాన్ని దేన్నీ పుట్టించదు
అన్నీ ఓ ఆత్మ సంతృప్తికి
ఆసరాలు మాత్రం
ఏవీ ఓ అవసరం
తీర్చేందుకు
అక్కరకు రావు
పరమాణువును పగిలిస్తే
బ్రహ్మాండం కదులుతుంది
ప్రార్థిస్తూ కూర్చుంటే
పరమభ్రాంతి మిగులుతుంది
గ్రహణాలూ
అష్టగ్రహ కూటాలూ
నేలనుండి నియంత్రణకు
హోమాలూ! ధూమాలూ!
వాస్తవాన్ని విస్మరించి
ఆత్మ తృప్తి ఆచరణలు
రాకెట్టున పయనిస్తూ
రాతియుగం పనిముట్లు!
చంద్రునిపై కాలు పెట్టి
ఇంద్రలోకం వేదాంతం!
భ్రాంతి.!
భ్రాంతి..!
భ్రాంతి..!

Light and insense
Stove and ghee
Mantras and formulae
Hymns and sounds
An era and an event
Orhestra and rhythm
A trunpet and a cry
Sacred waters and offerings
Balls of food
Supporting sticks
A piligrimage
A song of praise
None can budge the world
Nor stir the air and water
No action that cannot touch the essence
Yields any result
All of these
Only conveniences
For gratification of the self.
None will come to use
For fulfilling a need.
Break open the atom
The universe will move
Sitting and praying results
Only in self-delusion
Planetary eclipses
Eight-planet configurations
To fix them from down here
Havans and sacrifices
Forgetting the reality
Self satisfying deeds
Journeying in a rocket
Stone age instruments
Landing on the Moon
Vedantic discourses
Delusion, Delusion
Self-delusion

## సృష్టికర్తలు — Creators


## గద్దర్ — Gaddar

విప్లవ గీతాలతో సంఘాన్ని విమర్శిస్తూ చైతన్యం కలిగిస్తున్న దళిత కవి. రాజకీయ, సాంఘిక, సాహిత్య ఉద్యమాలలో ఉత్సాహంగా పాల్గొంటున్నా, తన వ్యక్తిత్వానికి భంగం కలుగకుండా పోషించుకుంటున్న మనిషి. ఇతని రచనలు ఈ క్రింది చిరునామాకి వ్రాసి తెప్పించుకోవచ్చును: Gaddar, Plot No.26, Bhudevi Nagar, Venkatapuram, Sikindrabad -15(A.P.)

ప్రజల్ని కదలించు
వాళ్ళు కవిత్వం చెపుతారు
మాటల్నికూర్చి
పాటగా వేయిస్తారు
అడుగుల్ని పేర్చి
ఆటగా మారుస్తారు
అరుపులు అరిచి
మెరుపులు కరిపిస్తారు
స్వరంలో నాగస్వరాన్ని మోగిస్తారు
సప్తరాగాల తరంగాలను ధ్వనిస్తారు
పులిని చంపిన ఎత్తులు జిత్తులు వివరిస్తారు
బలవంతుని లొంగదీసిన
వల అల్లికను నేర్పుతారు
రాళ్ళను రతనాలుగా మలుస్తారు
సముద్రాన్ని మదించి
ముత్యాలను పండిస్తారు
కాలంతో మారుతారు
ఓడిపోతూ గెలుస్తారు
అప్పుడు అర్థమవుతుంది
ప్రజలే గురువులంటే
ప్రజలే చరిత్రకారులంటే ....

Those who can awaken people
Create poetry
String words together
To make up a song
Arrange foot work
To make up a play
Cry out screams
To make lightnings rain
Resonate in the voice
the music of snakes
Sound the waves
From all the seven melodies
Detail the myriad tricks
To get rid of the Tiger
Teach the weaving of a net
To trap the strong and powerful
Carve precious stones out of rocks
Harvest gold out of soil
Churn the ocean for pearls
Change with times
Succeed in defeat
Lose while gaining.
Then it becomes clear
When we say
That people are the teachers
That people are the creators of history.

## ఒకరాత్రి — One Night

### హెచ్చార్కె — HRK

"కరచరణాల మీద సంకెళ్ల తోనే సరిగమలకు లొంగని సంగీతమేదో సృష్టించు ఎవరేనా వింటారేమో నన్న ఒకేఒక అనుమాన ప్రమాణంతో జీవించు " అని హెచ్చరిస్తూ వ్రాసిన కవిత. "ఒక్కొక్క రాత్రి " అనే పేరుతో ఇరవయ్యారు రాత్రుల గురించి వ్రాసిన కవితా సంపుటి లోంచి. ఈ పుసక్తం రచయితకి ఈ క్రింది చిరునామా కి వ్రాసి తెప్పించుకోవచ్చును :

HRK, G 7, Sri Sayi Apartments. Yerragadda cross roads, Hyderaba-18

కిటికి తెరిస్తే చలి , కిటికి మూసెయ్యనా
ఇంట్లో ఒక్కణ్ని
కొబ్బరి చెట్టు స్ట్రీట్‌లైట్‌తో ఏమీ మాట్లాడడం లేదు
ఎదురెదురుగా నుంచుని ఎందుకని అంత మౌనం
మొలుచుకొచ్చి కొమ్మలు చాస్తున్న దిగులులా
కొబ్బరాకుల మధ్యలోంచి ఒక ఒంటరి యాంటెనా
భలే రాత్రి
ఒక కొబ్బరిచెట్టు ఒక స్ట్రీట్‌లైట్ ఒక యాంటెనా ఒక నేను
ఎవరితో ఎవరం ఏమీ మాట్లాడుకోం , ఎవరితోఎవరకి ఏమీ అవసరం లేదు
ఆమె ఇంట్లో లేదు దూరంగా ఎక్కడో ఉంది
నేనొక గాలిపటమైనా  ఎగిరిపోలేను కదలని గాలి
కొబ్బరిచెట్టూ మాట్లాడు ఏమైనా సరే , ఆమెలేదు నువ్వు మాట్లాడవు
చైనీస్ టార్చర్‌లా లీకింగ్ ట్యాప్ ఒకటి
ఎలా ఈ రాత్రి , కిటికి మూసేద్దునా
ఉఫ్ ,రెప్పలకు తుప్పు పట్టింది.

Too cold to open the window
Should I close the window
Alone in this house
Coconut tree is not talking with the street light
Facing each other, why so much silence
As sadness spread by the leaves emerging from
Between the coconut leavse one lonely antenna
What a night
one coconut tree, one lamp, one antenna and one myself
We talk nothing with each other
We have no need for each other
She is not home, far away some where
I cannot even fly as kite, no movement in the air
O coconut tree speak something whatever
She is not here and you do not talk
This leaking tap like chinese torture
How to spend this night
Should I close the window
Uh! The eyelids are full of rust.

# ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు కవులు (5)

# కరుణశ్రీ - శ్రీజంధ్యాల పాపయ్యశాస్త్రి

–డా. కల్లూరి శ్యామల, New Delhi

కరుణశ్రీ పేరు వినగానే మనకి స్ఫురిస్తుంది ఉదయశ్రీ. 'ఉదయశ్రీ' ఒక కరుణ కావ్యం. దీనికి ముందు మాట రాస్తూ కరుణశ్రీ అరుణరేఖలు అని పీఠిక రాశారు. కరుణని ఆయన ఎన్ని విధాలుగా ఎక్కడెక్కడో దర్శించారో చెపుతూ శ్రీమతినీ, చిరంజీవినీ విడిచి కానల వెంట పోయే బుద్ధ నేత్రాంచలాలలో కరుణ, అయోధ్య నగరపు అంతఃపురంలో పట్టు పాన్పుల మధ్య నిట్టూర్పులు విడుస్తూ దండకారణ్యంలో పతిని వెతుక్కునే ఊర్మిళాకుమారి వూపిరిలో కరుణ, పాషాణ హృదయుల ప్రక్కల క్రింద పడి నలిగే పూలబాలల ఆర్తనాదాలలో కరుణ, గంగా నదిలో కుమారుణ్ణి విడిచి నిరాశతో కెరటాల వేపు చూస్తూ వుండే కుంతికుమారి గుండెల చప్పుడులో కరుణ, పతి ప్రాణాల కోసం యమధర్మరాజు వెంట పరిగెట్టే సతీ సావిత్రి ప్రళయ స్వరూపంలో కరుణ – ఇలా అనేక విధాలుగా కరుణని సృష్టించి స్వయంగా కరుణశ్రీ అని తనకు తానొక పేరు పెట్టుకుని కరుణకీ, కవికీ అవినాభా సంబధం వుందని నొక్కి చెప్పిన మానవతా మూర్తి శ్రీజంధ్యాల. 'కరుణ లేకపోతే కవికి వ్యక్తిత్వం లేదు. కవి లేకపోతే కరుణకు అస్తిత్వమూ లేదు' అని చెప్పి తన కవిత్వ తత్వాన్ని మనకి చెప్పకనే చెప్పారు.

ఉదయశ్రీకి 'ప్రఫుల్ల సౌగంధికము' అనే పీఠికతో శ్రీనండూరి రామకృష్ణమాచార్యులుగారు పీఠిక రాశారు. అందులో ఒక చోట:

> 'Seven cities claimed Homer dead
> where the living Homer begged for food'

హోమరు మహాకవి బ్రతికి వుండగా అన్నం పెట్టలేని ఏడు నగరాలు, ఆయన చనిపోయిన తర్వాత ఆయన శవం మీద అధికారం కోసం అంతర్యుద్ధానికి దిగాయట. బ్రతికినంత కాలము చచ్చి, చనిపోయిన తర్వాత బ్రతుకనారంభించు అద్భుత వ్యక్తి కవి అని కవికి ఒక నిర్వచనం. ఇలాంటివి చదివితే కొండొకచోట మన తెలుగు కవులు అదృష్టవంతులనే చెప్పాలి. ఉదయశ్రీ కవి కరుణశ్రీ బ్రతికి వుండగా 25 ముద్రణలు చూసింది. ఇది తెలుగు వారి కవితా రసికతకి ఒక నిదర్శనమనే చెప్పాలి. 60ల్లో, 70ల్లో కరుణశ్రీ రచించిన 'పుష్పవిలాపం', 'కుంతికుమారి', 'అనసూయ', 'దనుర్భంగం', లాంటి ఖండికలు అందరినోళ్ళలో నానేవి. ముఖ్యంగా ఘంటసాల కమనీయ గాత్రంతో ఇవి ఆంధ్రదేశంలో మారు మ్రోగిపోయినవి. తర్వాత చెప్పి తీరవలసినది వీరి అక్షర చిత్రాలకి వడ్డాది పాపయ్యగారి కుంచె ఇచ్చిన మేటి అద్భుత చిత్ర రూపాలు. అంతఃపురం మెట్లు దిగి గంగా తటం చేరుతున్న కుంతి, రాధనురా ప్రభూ నిరపరాధనురా అని మొరపెట్టుకునే రాధ, పూలందుకొమ్మని శివుని ప్రార్ధించే జవరాలు, శైలరాణ్ణందన ఇలవేల్పులు ముగ్గురునీ పసిపాపలను చేసి లాలించే అనసూయ అందరూ అచ్చమైన తెలుగు ఆడబడుచుల్లా మన కళ్ళముందు ప్రత్యక్షమౌతారు వడ్డాది పాయ్యగారి కుంచె మహిమతో!

జంధ్యాల పాపయ్యశాస్త్రిగారి కవిత్వ విశ్లేషణకొస్తే, ఏకారణం చేత వీరి కవిత్వానికింత ప్రాచుర్యం లభించింది అనే ప్రశ్న మొట్టమొదట కలుగుతుంది. ఉదయశ్రీ ఒకసారి చదివితే తెలుస్తుంది. ఎక్కడా ఒక్క కఠినమైన పదం కనపడదు. తేటతెలుగులో, మృదుమధురమైన పదముల కూర్పుతో, లలిత లలితమైన శైలిలో ప్రగాఢమైన భావావేశాన్ని వ్యక్తీకరింపగల నేర్పు వీరికి వుంది. తాను చెప్పదలుచుకున్న దాన్ని అందంగా, గంభీరంగా అపుడపుడు కరుణ రేకెత్తించే విధంగా దైన్యంగా చెప్తూ గాలం వేసినట్లు మన హృదయాలను పట్టివేయగలిగిన అద్భుతమైన నేర్పు కరుణశ్రీకి వెన్నతో పెట్టిన విద్య. ప్రపంచం కరుణలో పుట్టి, కరుణలో పెరిగి, కరుణలోనే లీనమవుతుందని చెప్పిన ఈ కవి, జీవితాంతం కరుణ, దయ, మానవత వీటిగురించే రాశారు. కవిత్వంలో ఇరవైయవ శతాబ్దంలో చెప్పుకోదగిన కవిగా నిలిచి పోయారు. తాను నమ్మిన మానవతా వాదాన్ని అనేక పాత్ర చిత్రణల ద్వారా చెప్పుకుంటూ పోయారే కాని, ఏ వివాదాల జోలికీ వెళ్ళ లేదు. ఏ ఇజాల ప్రిజన్‌లోనూ బందీ కాలేదు.

అయితే ఆ మానవతా దృక్పధం వెనకాల అంతర్లీనంగా ఒక భాగీరధి నది ప్రవహిస్తోంది. అది వీరి భక్తి తత్వం. భక్తి అంటే ఏమిటి? వెంటనే మనం భగవంతుడి పరంగా అన్వయించుకుంటాం. భక్తికి ఇది ఒక పరాకాష్ఠ. భగవంతుడి పట్ల విశ్వాసం, ఆరాధన, తద్వారా భగవంతుని వేపు అవరోహణ.

> పొందనేర్తినే నిన్ను నా పూర్వజన్మ
> కృత సుకృత వేభవమ్మున దక్కితివి నాకు:
> విశ్వసుందర చరణారవిందయుగళి
> ముద్దుగొని చెక్కుటద్దాల నద్దుకొను
> అదృష్టమచ్చినదొక్క రాధికకె...
> ఎంత కారుణ్యమున్నదో యెంచగలనె
> కమల లోచన నీ కటాక్షములలోన
> ఎంత లావణ్యమున్నదో ఎంచగలనె
> ప్రేమమయమూర్తి నీ ముద్దుమోములోన...

అన్న రాధ; రాధనురా ప్రభూ, నిరపరాధనురా, అనురాగ భావనారాధనా మగ్న మానసనురా, కనరా కరుణింపరా అన్న రాధ వెనకాల భక్తితో కరుణశ్రీ వున్నారు.

> వాచవులూరు పండ్లుకొని వచ్చితి స్వాములకోసం ఇచ్చుటన్
> దాచుదునా ప్రభూ! మిసిమి తామరపాకులోన

అన్న పార్వతి వెనకాల కూడ కరుణశ్రీయే!

> లడ్డు జిలేబి హల్వాలె అక్కరలేదు
> బియ్యపుండ్రాళ్ళకే చేయిచాచు
> పలివంపు పట్టు దువ్వలు వలె పనిలేదు
> పసుపు గోచీలకే సంబ్రాలు పడును
> ముడుపు మూటల పెట్టుబడి పట్టుదల లేదు
> పొట్టి గుంజీలకే పొంగిపోవు
> కలికి తురాయిలకై తగాదా లేదు
> గరిక పూజకే తలకాయ నొగ్గు
> పంచభక్షాలకై మొండి పట్టు లేదు
> పచ్చి వడపప్పె తినును వట్టి పిచ్చి తండ్రి

అని ప్రతి పనికీ ముందు వినాయకుడికి మొక్కే ప్రతి ఆంధ్రుడి వెనకాల కవి కరుణశ్రీ. ఇది భగవంతుడి పరమైన భక్తి!

అయితే ఇంకొక రకమైన భక్తి వుంది. వీరికి బుద్ధుడంటే భక్తి! మహర్షులంటే భక్తి! బీదరాలి నివేదనల పట్ల, పాకీ పిల్ల నిజాయితీ పట్ల కూడ భక్తి, ఆరాధన. బుద్ధుడి పట్ల కవి భావన వినండి:

మినుకు మినుకు మని గుడిసెలో కునుకు చున్న
దీపమంపిన దీన సందేశమేమో!
స్వరణశాలలపై భ్రాంతి సడలి జీర్ణ
పర్ణశాలల ముఖమ్ము పట్టినాడు!

మళ్ళీ–

కేలుగవ సాచి ఆర్ద్ర నేత్రాలతోడ
మెట్టు మెట్టుకి పాదాల చుట్టుకొనెడు
ప్రేయసీ కల్పనా ప్రతిబింబ శతసహస్రములను

ప్రక్కకు నెట్టి, ఆపుకోలేని హృదయమ్మునదిమి పట్టి దూరమగుచుండె ప్రభవు సంసారమునకు... ఇది బుద్ధుని పట్ల కవికి గల అపారమైన భక్తి!

తర్వాత పరశురాముడి పట్ల కవి భావన, 'ధర్మ పరశువు'లో కనిపిస్తుంది. పరశురాముడు తన గండ్రగొడ్డలితో ఇరవై ఒక్క సార్లు క్షత్రియరాజ వంశాలన్నిటినీ మట్టు పెట్టిన ఘనత దక్కించుకొన్నాడు. ఈయన మహా వీరుడు కాదు! ఒక మహర్షి! కవి ఇలా ప్రశ్నిస్తాడు:

సత్యతపోధనుండవే! ప్రశాంతుడవే! జమదగ్ని రేణుకా
పత్యమవే! మహేశ్వరుని భక్తుడవే! మరి బ్రాహ్మణుండవే!
జాత్యనురూప ధర్మ గుణ సంపద నెంచక రౌద్రమూర్తివై
హత్యలకిట్లు పాల్పడితివి! మతిపోయినదా భృగూద్వహా!

అని కోపగిస్తూనే, ఏమనుకున్న నింకేమి యున్నది మహా బలికాండ సమాప్తమయ్యె ఇంకెన్ని యుగాలకీ రుధిర మెండునో, భారతభూమి గుండెలపై!' అని విచారిస్తారు. చివరకి ఆవేదనతో 'మేమిక చూడలేము, విరమింపుము వీర విహార యాత్ర నోస్వామీ!' అని ప్రార్థిస్తారు. చివరకీ పరశురాముడు చేసిన మారణ కాండ మీద వారి వాఖ్య వినండి:

'ఒక్క ముని ఏమి ఇరువది యొక్కమారు
దర్పధనులగు నృపుల విదల్చుటేమి?
గోవుకొట్లాట కాదిది, దైవబలము
దానవబలముపై ధ్వజమునెత్తి
ఇది ప్రతిక్రియ కాదు దుర్మద నిరంకుశ
ప్రభుత్వముపై ప్రజాశక్తి గెలుపు'

ఇది పరశురామునిపై కవి దృష్టి కోణము. ధర్మం ధ్వజమెత్తి అధర్మాన్ని అణచివేసింది. ఇది మహర్షి పరశురామునిపై కవికున్న భక్తి!

తర్వాత గాంధితాత మీద! ఎన్ని పద్యాలో చెప్పలేము! ఉదయశ్రీ మొదటిభాగం అంతా గాంధీతాత మీదే దాదాపు! గాండివం ఎత్తకుండా, దిశిభాలు విదల్చకుండా, కత్తి కదపకుండా ఏరకంగా జయించావు ఒక అఖండ శక్తిని అని ఒక చోట ప్రశ్నిస్తారు.

నలుబది కోట్ల తమ్ముల జీవితమ్ముల
కాయన మాట వేదాక్షరంబు!
భీరులనే కర్మవీరుల కావించు
ఆయన పిలుపు శంఖారవమ్ము!
సత్యంబు, శాంత్యహింసలకు స్వాగతమిచ్చు
ఆయన బ్రతుకు మహా ప్రయాగ!
కొల్లాయితో పిచ్చి పుల్లాయివలె నుండు
ఆయన దీక్ష లోకైక రక్ష
అతడొక పవిత్ర ధర్మ దేవాలయంబు
అతడొక విచిత్ర విశ్వ విద్యాలయంబు
ఆ మహాశక్తి ఇంత అంత యనుచు తూచజాల
మతడొక పెద్ద హిమాలయంబు

అంటూ ముగిస్తారు. అలాంటి గాంధి చనిపోతే 'రత్న శిఖరి మీది రాయంచయే కాదు చెట్టు మీది పరిగి పిట్ట గూడ వెక్కి వెక్కి ఏడ్చె వేడి భాష్పాలతో సాగి పోవు బాపు శవమును గాంచి' గాంధి పట్ల కరుణశ్రీ కి అంతా ఇంతా భక్తి గాదు. ఇలా బుద్ధుడు, గాంధీ మహాత్ముడు, పరశురాముడు, వేమన యోగి, అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్, నేతాజీ, పురుషోత్తముడు చరిత్రలో ప్రసిద్ధులైన వ్యక్తుల పట్ల వీరి భక్తి ప్రపత్తులు ఒక ఎత్తూ! ఏ గుర్తింపూ లేని, రాలేని, సామాన్య జీవనం సాగించే పాకీ పిల్ల, మరో బీదరాలు – వీరి మీదా రాసిన పద్యాలు చూడండి. నెలకిచ్చే రెండణాలకే యాగము సేయు లోకము నీ త్యాగపు విలువ గ్రహించ లేదని వ్యధ చెందుతూ,

ఒక్క రోజీవు వీధుల నూడ్వకున్న
తేలిపోవును మా పట్టణాల సొగసు,
బయట పడునమ్మ బాబుల బ్రతుకులెల్ల
ఒక్కక్షణమీవు గంపక్రిందకు దింప

పావనమ్మైన నీ ప్రజా సేవకొరకు
త్యాగమయమైన నీ జీవితము కొరకు
కార్పలేక దొక్క కరుణాశ్రుకణమ్ము కూడ
జార్ప లేదొక్క వేడి నిట్టూర్పు కూడ

ఆ పిల్ల పట్ల కరుణ మాత్రమే కాదు, ఆమె కర్తవ్య దీక్ష పట్ల ఆరాధన కూడ ఇందులో వుంది.

తర్వాత ఒక బీదవాడు ధనికులతో పోటీ పడలేని అర్భకుడు దైవపూజకి పుష్పాలైనా కొనుకో లేక పోతాడు. చిరిగి పోయిన బట్టలతో వెళ్ళిన ఇతడిని చూచి తొటమాలి తలుపులు వేస్తాడు. గత్యంతరం లేక రోడ్డు ప్రక్క పూసిన గడ్డి పూలు ఏరుకుని దేవాలయానికి వస్తాడు. అందరూ పెద్ద పెద్ద పూలమాలలతో వస్తే తను గడ్డి పూలు తీసుకుని వెళ్ళలేక వెనకాలే వుండిపోతాడు.

'పరిమళము లేక ఎవరికి పనికిరాక
పారవేయు బాటలు ప్రక్కబడి కరాళ
కాల పురుషుని చక్రాల క్రింద
బ్రతుకలేని దరిద్ర పుష్పములివ్వి'

ఆ పూలతో తన జీవితాన్ని అన్వయించుకుంటాడు.

'ఈ అనాధ సుమాలనే, ఈ విశీర్ణ
జీర్ణ కుసుమాలనే, ఈ కృశించు మ్లాన
హీన, దీన ప్రసూనాలనే త్వదంఘ్రి
సేవకై దోయిలించి తెచ్చితిని.'

అని తనను తానే సమర్పించుకున్నపుడు ఈ అపూర్వ ఆరాధన పట్ల కవికెంత మక్కువ మనకి తెలుస్తోంది కదా!

ఎక్కడ విశిష్టత వుంటే అక్కడ కవి వినమ్రుడవుతాడు. మన సభ్య సమాజంలో ఒక కవిని మరొక కవి పొగడడు. ఒక సంగీత వేత్త గాని ఒక నాట్యాచార్యుడు గాని మరొకరిలోని కళను గుర్తించడు. అలాంటి ప్రపంచంలో ఈ కవి వెతికి వెతికి ఔన్నత్యాన్ని వెలికి తీసి మనకి చూపిస్తారు. 'ఇదిగోనర్రా! వీళ్ళు మనం భక్తితో తల వంచవలసిన వ్యక్తులు. ఈ గుణాలు మనం ఆరాధించవలసినవి' అని మనకి చెపుతారు. ఎవరిని గురించి రాసినా కవి యొక్క అద్భుతమైన మానవతా దృక్పథం మనకు కనిపిస్తుంది. అది భగవంతుడి వేపు మొగ్గు చూపుతూ వుంటుంది. ఇది వీరి భక్తి యొక్క విలక్షణత. భగవంతుణ్ణి ఆయన ఆలయాల్లో వెతుక్కోలేదు. మానవుని

ఔనత్యంలో, నిజాయితీలో, కర్తవ్య పరాయణత్వంలో, కరుణామయ దృక్పథంలో వెతుక్కున్నారు. తను చూసిన భగవంతుల్ని మనకీ చూపించారు.

ఇది కరుణశ్రీ భక్తి తత్వం. దీనిలో విశ్వ జనీనత వుంది. ఏ కాలానికైనా ఇది ఒక సార్వజననీనమైన సత్యాన్ని చాటి చెపుతుంది. ప్రతి మానవుడిలో భగవంతుడు వున్నాడు. మానవత్వంలో ఔన్నత్యం వుంది. దైవత్వం వుంది. చూడగలిగిన కళ్ళకి ఇది ఎంతో దూరంలో లేదు. 'మెత్తని చేయి నీది, సుతి మెత్తని చిత్తము వాడ వంచు నీ పొత్తమె సాక్షమిచ్చు' అని పోతనామాత్యుని గురించి రాస్తారు. ఇది కవి కరుణశ్రీకి కూడ వర్తిస్తుంది. వీరి కవిత్వం వీరి అంతరంగానికి అద్దం.వీరి అంతరంగం కరుణామయము. భగవంతుడి ఆలయం. కరుణే ఈ కవికి అస్థిత్వం. మానవతా వాదమే వీరి వ్యక్తిత్వం

భరతమాత ఆనంద భాష్పాలలోన
నిండు జాబిల్లి పండు వెన్నెలలోన
విశ్వమానవ కల్యాణ వేదిపైన

వీరు గాంధర్వ పరిణయం చేసుకున్న అపూర్వ సత్యరూపం కరుణ. ఈ కరుణ వీరి కవిత్వానికీ, వ్యక్తిత్వానికీ వీరు చూపించిన భక్తి తత్వానికి వెన్నెముక. ★







# FOOD FOR THOUGHT

***- Murty P. Bhavaraju***
***Parsippany, NJ***

"America is scary... drugs, murders, rapes, child abuse..." A visitor from India made this critical comment to me recently. Of course, I did not try to defend the US against this criticism as what he said is true.

We heard many theories on why there is so much crime. Watching violence on TV or in movies is certainly noted as one of the 'suspects'. It is theorized that frequent exposure to violence makes people insensitive to crime. Some say that violent shows would not make a 'normal' person commit crime, but might push a borderline criminal towards committing a crime.

I enjoy watching action-packed movies such as James Bond and Clint Eastwood westerns. In particular, I feel good when the bad guys get punished at the end rather than get away. However, I can't watch violence in movies where gory details of killing are shown. In fact, such scenes disturb my sleep during the night.

Why am I telling you all this? Recently I have been watching Telugu movies while doing exercise in the evenings. Having left India 30 years ago, it has been difficult to select a decent movie from the rental place where they carry more than 400 titles. I could not believe the amount of violence in many of the movies which are made in a society where Buddha and Gandhi preached non-violence. The world generally believes Indians to be peace-loving people. I asked my friend why India is producing such movies. It is alright to copy and enjoy some of the nice things America has to offer. But why copy violence in movies? Even if the correlation between violence in movies and real crime is not completely proven, why take the chance and repeat the mistakes made in America?

What do you think?

## HOW MUCH TELUGU ARE YOU? A QUIZ FOR BOTH YOUNG AND OLD

- P. S. Rao, Rockland, NY

Test your *Telugu-tanam* and win a prize. Send your answers to: Editor, Telugu Jyothi, 1 Woodlake Drive, Piscataway, NJ 08854 by June 15, 1997. Win a $24 Macy's gift certificate if 20 or more your answers match with our answers.

Name **Five (5)** of these:

1. Big cities in Andhra Pradesh
2. Original Telugu foods
3. Famous Telugu breakfast foods
4. Original Telugu fruits
5. Famous Telugu festivals
6. Hindu temples in AP (God and place)
7. Favorite Telugu sweets
8. Original Telugu pickles
9. Favorite Telugu *pachhallu* (chatnies)
10. Original Telugu *pulusulu* (sauces)
11. Original (favorite) Telugu *kooralu* (curries)
12. Universities in AP
13. Tourist attractions in AP
14. Famous dances in AP
15. Languages spoken in AP
16. Religions in AP
17. Original Telugu stage and outdoor plays
18. Original Telugu sports
19. Sports stadiums in AP

20. **Four** Presidents of India from AP
21. **Five** big rivers in India
22. **Seven** biggest cities in India
23. **Three** famous Telugu composers of classical music
24. **Seven** Telugu (AP) firsts in India.




## Essay Competition...

For high school, college and university students, to celebrate 50 years of India's independence, conducted by the Indian American Scholarship Fund (established in 1993 by the Indian American Cultural Association, Atlanta, GA), Co-sponsored by the National Federation of Indian Associations:

**Topic: "A Nation At Cross Roads: Problems and Prospects for Independent India - A Critical Appraisal and Practical Recommendations".** You can choose from one of the following sub-topics: Politics and Government, Population Control, Environment, Economy, or Culture and Heritage.

**Prizes:** College/University: First: $1000 Second: $500
High School: First: $ 750 Second: $250

**Last date** for the receipt of the essays is **July 5, 1997.**

**Mail** completed entry to: **IASF 1997 Essay Contest, attn: P. Ravi Sarma, M.D., 2665 N. Decatur Road; Suite 740 Decatur, Ga. 30033.**

**Rules:** Must be a full time student in the U.S., in an accredited institution during the 1996-97 academic year. High school students must be in grades 9 to 12. College and university students can be in undergraduate, graduate, doctoral or post doctoral studies. The competition is open to all students, independent of ethnic origin. There is an entry fee of $5. Checks should be made out to "IASF/97 Essay Contest". Entries should be accompanied by a cover page with the individual's name, mailing address, telephone and fax numbers, and e-mail address if available; name, address, telephone number of the institution where the student is enrolled, the grade/year of study, and the name and telephone number of a contact official of the school. The contestant should include a statement that the essay is the author's own work. The statement should be signed by the contestant and a school official, such as the faculty advisor or the student's counselor. The essay is limited to 3500 words or less (the length of the essay is not critical.) The name or any other identifying information about the contestant should not appear in the essay pages. Essays should be typed in double space, with a font size of not less than 10. Winning entrants will be required to provide a "windows-95/word" diskette and a passport size photo. Essays will not be returned and become property of IASF/IACA and may be used in future publications by IACA/IASF. Essays will be reviewed by a panel of judges based on the research of the subject, effectiveness of presentation, clarity of thought, organization of the text, correct and effective use of language, conclusions drawn and recommendations made. All sources of reference must be appropriately cited in the text with a number in the order of first use and listed at the end of the essay under "references" (refer to MLA Handbook.) The student can choose from one of the sub-topics for the essay.

Prizes will be based on all the entries received, independent of the sub-topic. The decision of the judges is final and can not be appealed. If the quality of the entries is not considered acceptable by the judges, one or more of the prizes may not be awarded. Prizes will be awarded during the August 15, 1997 weekend, at the time of the Independence Day Celebrations organized by the Indian-American Cultural Association in Atlanta, Georgia. Winners will be notified by August 1,1997. It is expected that the winner will attend the program, if possible, and receive the award.

**For more info: P. Ravi Sarma, M.D. at (404) 299-5795, during working hours or send e-mail to: ravi@iasf.org. You can also visit the IASF web page at www.iasf.org.**

మీ యింటిపై ఋణాలను తగ్గించవలెనన్నా , మీ వసతిసౌకర్యాలను ఉచితంగా చర్చించదలచుకున్నా

శ్రీ ఎర్రమిల్లి సత్యనారాయణమూర్తిగారిని సంప్రదించండి

*కొత్త నివాసాన్ని కొనదలచుకున్నా, ప్రస్తుత నివాసపు ఋణాలను పొదుపుచేయదలచుకున్నా ఎన్నో ప్రణాళికలనివ్వగలము.*





U.S. MORTGAGE LENDERS
INCORPORATED

**BUYING OR SELLING A HOME ?**
BEFORE YOU PICK UP THE PAPER PICK UP THE PHONE CALL AND ASK FOR

**MURTHY YERRAMILLI**
YOUR COMMUNITY REALTORS AT

**WEICHERT REALTORS ®**

**908-297-0200** **908-821-7309**
**908-405-8863** **(PAGE 24 HOURS)**

**For your residential, commercial and business needs.**

We also offer free market analysis, free pre-qualification and free school reports.

I am a notary public too.

# Home Owners



$ave
$50,000 to $100,000

ON YOUR EXISTING HOME LOAN

*Without* **REFINANCING !!!**

FREE INFORMATION AND A FREE COMPUTER MORTGAGE ANALYSIS

CALL:
**908-297-0200** **908-821-7309**
**908-405-8863** **(PAGE 24 HOURS)**

# ఇతర భాషలలోని మాటలని తెలుగులో ఉచ్చరించడం

వేమూరి వేంకటేశ్వరరావు

"మన తెలుగు 'ఫొనెటిక్ భాషండి" అనేది నలుగురు నోట్లోనూ నానే నానుడు మాటే. దీని అర్థం ఏమిటని ఎప్పుడైనా ఆలోచించేరా?

ఒక మాటని రాసి దానిని చదవమని నలుగురికి ఇచ్చినప్పుడు అందరూ ఒకేలా ఉచ్చరించ గలిగితే దానిని ఫొనెటిక్ భాష అనొచ్చు. ఇంగ్లీషు 'ఫొనెటిక్ భాష కాదని చెప్పడానికి p-u-t అన్న అక్షరాలు 'పుట్' అయినప్పుడు b-u-t 'బుట్' అవాలి కాని 'బట్' ఎలా అవుతుందని మనవాళ్లు నిలదీసి అడుగుతారు. ఇంగ్లీషులో ఇలాంటి ఉదాహరణలు కొల్లలు. మచ్చుకి మరొకటి. ఇంగ్లీషులో c-e-l-t అన్న అక్షరాలని 'కెల్ట్' అంటారు కాని 'సెల్ట్' అనరు. అలాగని c-e-l-l ని 'కెల్' అనకూడదు, 'సెల్' అనాలి.

మనకి ఇంగ్లీషూ, తెలుగూ రెండూ వచ్చు కనుకనున్నూ, తెలుగు ఇంగ్లీషు కంటె మెరుగైన 'ఫొనెటిక్' భాష కనుకనున్నూ పై అనువాకంలో మాటలని ఎలా పలకాలో తెలుగు లిపిలో రాసి చూపించగలిగేను. ఇంగ్లీషు వాళ్లకి ఇదే విషయాన్ని ఉచ్చారణకి ఊతగుర్తులు (diacritical marks) వేసి చూపించ వచ్చు. చాలమందికి వీటిని చదివి ఉపయోగించుకోవడం తెలియదు కానీ, ఇవి ప్రతీ ఇంగ్లీషు నిఘంటువు లోనూ ఉంటాయి. తెలుగులో మనకి ఈ ఇబ్బంది లేదు; మాటని ఎలా రాస్తామో అలాగే పలుకుతాం - చాల మట్టుకు. అందుకే "మన తెలుగు 'ఫొనెటిక్ భాషండి" అనగానే 'తెలుగులో రాతకి ఉచ్చారణకి దగ్గర పోలిక ఉంది' అన్న భావం చాల మందికి స్ఫురిస్తుంది. అంటే ఒక అక్షరాన్ని, ఒక మాటని అన్ని సందర్భాలలోను ఒకేలా ఉచ్చరించగలమని తాత్పర్యం. ఈ సందర్భంలో పుట్టినదే "తెలుగులో ఏ మాటనైనా సరిగ్గా ఉచ్చరించవచ్చు" అనే ఊహ.

ఉచ్చరించే వాళ్ల మీద కూడ ఉచ్చారణ ఆధారపడి ఉంటుంది. కనుక "తెలుగులో ఏ మాటనైనా సరిగ్గా ఉచ్చరించవచ్చు" అన్న వాక్యం కంటె "తెలుగు వాళ్లు ఏ మాటనైనా సరిగ్గా ఉచ్చరించ గలరు" అన్న వాక్యం తార్కిక దృక్కోణంలో ఒక్క రవ నయం. కాని ఇక్కడ వ్యక్త పరచిన భావం ఎల్లప్పుడూ నిజం కాదు. ఎందుకంటే, తెలుగువాళ్లు సరిగ్గా ఉచ్చరించలేని మాటలు బోలెడు ఉన్నాయి. ఒకళ్లో ఇద్దరో ఉచ్చరించడానికి ఇబ్బంది పడే 'విజ్ఞానం' లాంటి మాటల సంగతి కాదు నేను చెప్పేది. ఒక జాతిగా, తెలుగులో మాట్లాడడానికి అలవాటు పడ్డ మనం ఉచ్చరించడానికి ఇబ్బంది పడే మాటలు ఉన్నాయంటున్నాను. ఉదాహరణకి తమిళంలో ల, ళ లని పోలిన అక్షరం మరొకటి ఉంది. దానికి సర్వసమానమైన అక్షరం తెలుగులో లేదు కనుక అది ఇక్కడ రాసి చూపించలేను. తమిళుల దృష్టిలో మనం ఎంత అభ్యాసం చేసినా దీనిని పలకలేము.

అలాగే, ఏ మాటని ఎలా ఉచ్చరించాలో తెలుగు లిపిలో రాసి చూపించడం కూడా ఎల్లప్పుడూ సాధ్యం కాదు. మాటవరసకి, bank అనే మాటని ఎలా ఉచ్చరించాలో మనందరికి తెలుసు. కాని ఇదే మాట ఉచ్చారణని తెలుగు లిపిలో రాసి చూపించడం సాధ్యం కాదు. బ్యాంకు, బ్యాంక, బాంకు, బేంకు అనే నాలుగు విధాల లిప్యంతరీకరణాలు (ఒక భాషని మరొక భాష లిపిలో రాయడం) సరి అయిన ఉచ్చారణని సూచించవు. సాధారణ చ, జ లకి, దంత్య చ, జ లకి మధ్య నున్న ఉచ్చారణలో తేడాని చూపించడానికి చ, జ ల మీద ఊతగుర్తులు వేసినట్లే, ఇక్కడ బే మీద ఒక ఊతగుర్తు కావాలి. ఇలాంటిదే pen అన్న మాట కూడ. ఈ మాటని రెండు విధాలుగా పలకవచ్చు. వాచారంభణ చేసి వినిపించ గలను కాని సరి అయిన ఉచ్చారణ ఏదో రాసి చూపించలేను. పలికినట్లు రాయగలగడం, రాసినట్లు పలకగలగడం ఎల్లప్పుడూ సాధ్యం కాదని చెప్పడమే ఈ చిన్న అనువాకం యొక్క సారాంశం.

మరొక విషయం. తెలుగువాళ్లు V కి, W కి మధ్య ఉచ్చారణలో వ్యత్యాసం చూపించలేరు. V ని పలికినప్పుడు అడుగు పెదవిని పై పంటి వరుస కింద నొక్కి ఉచ్చరిస్తూ ఆ పెదవిని వదలాలి. W ని పలికినప్పుడు రెండు పెదిమలతోటి నోటిని గుండ్రంగా చేసి ఉచ్చారణ పూర్తి చెయ్యాలి. చాల మంది తెలుగువాళ్లు weather అని రాయడం రాసి veather అని పలుకుతారు.

ఈ అసందిగ్ధత తెలుగు మాటలు పలికేటప్పుడు కూడ వస్తుంది. 'కందులు' వంటి మాటలలోని పూర్ణానుస్వారాన్ని మకారంలా కొందరు, నకారంలా కొందరు ఉచ్చరిస్తారు. ఇదే విధంగా 'కఫం', 'ఫలం', మొదలయిన మాటలలోని `ఫ' ని సాగరాంధ్రులు 'f' శబ్దం వచ్చేలా పలకడం ఇంగ్లీషు భాషా ప్రభావం.

మనం మాట్లాడే భాషలలో 42 ప్రాథమిక శబ్దాలు (phonemes) ఉన్నాయని భాషాశాస్త్రజ్ఞులు నిర్ణయించేరు. ఏ భాషలోనైనా సరే ఒకొక్క 'ఫొనీమ్'కి ఒకొక్క అక్షరాన్ని కేటాయించ గలిగితే అప్పుడు ఆ భాష 'ఫొనెటిక్' భాష అవుతుంది. ఇంగ్లీషులో ఉన్న అక్షరాలే 26. కనుక తల్లకిందులుగా తపస్సు చేసినా ఇంగ్లీషు 'ఫొనెటిక్' భాష కానేరదు. తెలుగులో అక్షరాలు ఎక్కువ

ఉన్నాయి కనుక తెలుగు ఇంగ్లీషు కంటె ఎన్నో రెట్లు మెరుగు.

ఈ సమస్య యొక్క పరిధిని మరి కొంచెం కుదించి "ఇంగ్లీషు మాటలని తెలుగులో ఉచ్చరించడం ఎలా?" అన్న కోణం నుండి చూద్దాం. ఇప్పుడు ఇంగ్లీషు మాటలు అంటే ఏమిటి అన్న కుశ్శంక వస్తుంది. ఇంగ్లీషు భాషలో సహజంగా ఉన్న మాటలా? ఇంగ్లీషు కబళించేసిన పరాయి భాషల మాటలా? ఇంగ్లీషు లిపిలో రాసిన పరాయి భాషల మాటలు కూడానా? తీగ కదిపితే డొంకంతా కదలుతోంది. పరాయి భాషలలో మాటలు ఉచ్చరించడం తెలియనప్పుడు గురుముఖంగా నేర్చుకొనడం ఉత్తమం. ఇంగ్లీషు మాతృభాషగా కలవాళ్లు ఇంగ్లీషు మాట్లాడుతూ ఉన్నప్పుడు, ఆ మాటలు విని, ఆ ప్రకారం మనం మాట్లాడడానికి ప్రయత్నం చెయ్యవచ్చు. ఇది పిన్న వయస్సులో ప్రయత్నిస్తే ఫలిస్తుంది, పెద్ద అయిన తర్వాత ఎంత ప్రయత్నించినా కొంత యాస మిగిలి పోతుంది. అందుకనే తెలుగువాళ్లు ఇంగ్లీషు మాట్లాడితే తెలుగు మాట్లాడినట్లు వినిపిస్తుంది కాని ఇంగ్లీషులా అనిపించదు.

మరొక చిక్కేమిటంటే ఇంగ్లీషులో మనకి తారస పడే మాటలన్నీ శుద్ధ ఇంగ్లీషు మాటలు కావు; చాల మట్టుకు ఇతర భాషల నుండి ఇంగ్లీషులోకి వచ్చినవే. అవి మనం ఇంగ్లీషు పుస్తకాలలోనో వార్తాపత్రికలలోనో చదువుతాం. అలా చదివినప్పుడు వాటి ఉచ్చారణ మనకి తెలియదు, విని ఉంటే తెలిసి ఉండేది. అలా వినడానికి అప్పుడప్పుడు అవకాశాలు దొరికినా (రేడియో ప్రసంగాలు, సినిమాలలో సంభాషణలు) ఆ మాట యొక్క వర్ణక్రమం (స్పెల్లింగు) ఎదురుగా లేనప్పుడు ఆ మాట యొక్క ఉచ్చారణనీ, వర్ణక్రమాన్నీ మనస్సులో జోడించుకోలేము. అప్పుడు ఆ మాటని ఇంగ్లీషులో ఎలా రాసుందో అలా చదువుతాం, మరో మార్గం లేక.

ఇంగ్లీషు సంప్రదాయంలో రాసే మాటకీ, దాన్ని చదివే విధానానికి మధ్య బొత్తిగా పొందిక లేదు. దీనితో మనం ఎన్నో ఉచ్చారణ తప్పులు చేస్తూ ఉంటాం. ఈ సమస్యని కూలంకషంగా చర్చించడానికి ఇక్కడ స్థలమూ లేదు, నాకు తీరుబడీ లేదు. కానీ ఏదో చిన్న ప్రయత్నం చేస్తాను.

ఉదాహరణకి ఇంగ్లీషులో ఈ రెండు నియమాలు చూడండి:

**(1) g** తర్వాత **e, i, y** లు వస్తే ఆ **g** ని జకారంగా పలకాలి, కానిచోట గకారం పలకాలి.

**(2)** అలాగే **c** తర్వాత **e, i, y** లు వస్తే ఆ **c** ని సకారంగా పలకాలి, కానిచోట కకారం పలకాలి.

ఈ నియమాలు కూడా సర్వకాల సర్వావస్థలలోనూ వర్తించవు. ఈ దిగువ మొదటి పట్టికలలో ఈ నియమాలకి సంబంధించిన కొన్ని మాటలు, వాటిని ఉచ్చరించే విధానాలలో తప్పొప్పులు పొందుపరచేను, చూడండి.

ఒకటవ పట్టిక

| మాట | తప్పు | ఒప్పు |
|---|---|---|
| **apologize** | అపాలగైజ్ | ఎపాలజైజ్ |
| **gamble** | జేంబుల్ | గేంబుల్ |
| **giga** | జేంబుల్ | గేంబుల్ |
| **gimmick** | జిమ్మిక్ | గిమ్మిక్ |
| **Hegel** | హెజెల్ | హెగెల్ |
| **gyroscope** | గైరోస్కోప్ | జైరోస్కోప్ |
| **target** | టార్జెట్ | టార్గెట్ |

రెండవ పట్టికలో ఈ నియమాతో సంబంధం లేని మరికొన్ని ఉదాహరణలు ఉన్నాయి.

రెండవ పట్టిక

| మాట | తప్పు | ఒప్పు |
|---|---|---|
| **bomb** | బాంబు | బామ్ |
| **debut** | డిబట్ | డెబ్యూ |
| **memoir** | మెమోయిర్ | మెమ్వార్ |
| **naive** | నైవ్ | నయీవ్ |
| **naivette** | నైవెట్ | నయీ వెటే |
| **quay** | క్వే | కీ |
| **siesta** | సీస్టా | సియస్టా |
| **suite** | సూట్ | స్వీట్ |
| **television** | టెలివిజన్ | టెలివిషన్ |
| **thumb** | తంబ్ | తమ్ |

తెలుగులోకి అనువాదం చేసేటప్పుడు మాటలన్నిటి ఉచ్చారణా తెలియనక్కర లేదు అర్థాలు తెలిస్తే చాలు, కాని వ్యక్తుల పేర్లు, స్థలాల పేర్లు తెలుగులో రాయవలసి వచ్చినప్పుడు మాత్రం వాటి ఉచ్చారణ తెలియాలి, లేక పోతే వాటి రాతలో తప్పులు తప్పకుండా దొర్లుతాయి. ఇంగ్లీషు వాళ్ల చరిత్ర, సంప్రదాయం మనకి కొంచెం పరిచయమే కనుక వాళ్ల పేర్లతో అంత ఇబ్బంది రాదు. అదే ఫ్రెంచి పేరో, రష్యన్ పేరో, ఇటాలియన్ పేరో, స్పేనిష్ పేరో అయితే కచ్చితంగా తప్పులు చేసే అవకాశం ఉంది. మూడవ పట్టికలో ఉదాహరణలు చూడండి.

మూడవ పట్టిక

| మాట | తప్పు | ఒప్పు | భాష |
|---|---|---|---|
| **California** | కాలిఫోర్నియా | కేలిఫోర్నియా | స్పేనిష్ |
| **Chicago** | చికాగో | షికాగో | ఇంగ్లీషు |
| **Hippocra-tes** | హిపోక్రేట్స్ | హిపోక్రటీజ్ | గ్రీకు |
| **Jawaharlal** | జవహర్లాల్ | జవాహర్లాల్ | హిందీ |

| | | | |
|---|---|---|---|
| Kansas | కన్సాసు | కేన్సస్ | ఇంగ్లీషు |
| Kiev | కీవ్ | కియవ్ | రష్యన్ |
| La Jolla | లా జోలా | ల హోయా | స్పేనిష్ |
| Leo Tolstoy | లియో టోల్‌స్టోయ్ | లెవ్ తాల్‌స్తోయ్ | రష్యన్ |
| Los Angeles | లాస్ ఏంగ్లస్ | లాస్ ఏంజలీస్ | స్పేనిష్ |
| Mikhail Gorbachev | మైకేల్ గోర్బచెవ్ | మిహయీల్ గోర్బచెవ్ | రష్యన్ |
| Munich | మ్యూనిచ్ | మ్యూనిక్ | జెర్మన్ |
| Nurjahan | నూర్జహాన్ | నూర్జహాఁ | హిందీ |
| Ohio | ఓహియో | ఒహాయో | ఇంగ్లీషు |
| Patna | పాట్నా | పట్నా | హిందీ |
| Salvodor Allende | సాల్వడోర్ అల్లెండి | సాల్వడోర్ అయ్యెండె | స్పేనిష్ |
| San Jose | శాన్ జోస్ | శాన్ హొజే | స్పేనిష్ |
| San Juan | శాన్ జువాన్ | శానువాన్ | స్పేనిష్ |
| Sean Connery | సీన్ కానరి | షాన్ కానరే | ఐరిష్ |
| Socrates | సోక్రేట్స్ | సోక్రటీజ్ | గ్రీకు |
| Worcester | ఒర్‌సెస్టర్ | ఒర్‌స్టర్ (ఊస్టర్) | ఇంగ్లీషు |
| Worcester -shire | ఒర్‌సెస్టర్‌షైర్ | ఒర్‌స్టర్‌షర్ (ఊస్టర్‌షర్) | ఇంగ్లీషు |
| Zurich | జూరిచ్ | జూరిక్ | జెర్మన్ |

వచ్చిన చిక్కేమిటంటే కొన్ని మాటల ఉచ్చారణ ఎలా ఉండాలో వాచారంభణ చేసి చూపవచ్చు కానీ తెలుగులో రాసి చెప్పలేము. ఉదాహరణకి Santa Monica లో Santa అన్న మాట యొక్క ఉచ్చారణ శాంతా కాదు, శాంటా కాదు; తకార టకారాలకి మధ్య ఎక్కడో ఉంటుంది. అసలు Santa లో t అనుచ్చరిత టకారమేమో నన్న అనుమానం కూడా కలుగుతుంది. అలాగే pizza అన్నది పిజ్జా కాదు. ఉరమరగా పీట్జా అని పలకాలి. ఇవి స్పేనిష్, ఇటాలియన్ భాషలలోని మాటలు. ఇవి ఇంగ్లీషు లోకి వచ్చే సరికి కొంత శబ్దభ్రంశం చెంది ఉండవచ్చు. ఇదే జాతికి చెందినది California ఉచ్చారణ కూడా. Los Angeles ని లాస్ ఏంగిల్స్ అని రాసిన తెలుగు పత్రికలు ఉన్నాయి. అసలు ఈ మాటని అమెరికాలో ఉన్న తెలుగు వారే రకరకాలుగా రాస్తారు. దీనిని తెలుగులో లాస్ ఏంజిలిస్ అని రాయాలా, లాస్ ఏంజలస్ అని రాయాలా?

అలాగే waiting అన్న మాటని వైటింగ్ అని Y శబ్దం ముందు వచ్చేలా ఉచ్చరించే వాళ్లని నేను ఎరుగుదును. కాని ఆ ఉచ్చారణ తప్పు. చెప్పొచ్చేదేమిటంటే మనం అనుకున్నంత ఫోనెటిక్ భాషేమీ కాదు మన తెలుగు. మన వాటా ఇబ్బందులు మనకి ఉన్నాయి.

ఇలాగే school అనే మాట ఉంది. ముస్లిం సంప్రదాయానికి, ఉర్దూకి అలవాటు పడ్డవారు దీనిని ఇస్కూలు అనేనా అంటారు, సకూలు అనేనా అంటారు. Spade అన్న మాటలో నుండి ఇస్పేటు ఈ విధంగా పుట్టినదే. కాని అదేమిటో ఇస్పేటుని ఇస్పేటంటే ఎవ్వరూ నవ్వరు కానీ, స్కూలుని మాత్రం ఇస్కూలు అంటే అక్షరజ్ఞానం లోపించినట్లు చూస్తారు. ఒక భాషలోని ఉచ్చారణా నియమాలు మరొక భాషలో వర్తించక పోవడమే కాకుండా కొత్త కొత్త ఇబ్బందులని కూడా తెచ్చి పెడతాయని మనం జ్ఞాపకం ఉంచుకోవాలి.

---

# అమ్మ

ఆమెది

నగవులొలుకు వదనం
మమత పొంగు హృదయం
కరుణ తొణుకు నయనం
అవధి లేని సహనం

ఆమె

ఛాయ నిచ్చు వృక్షం
దప్పి తీర్చు సలిలం
మాట ఎంతో సరళం
తేనె వోలె మధురం
కినుక లేక సతతం
వేగ తీర్చు మురిపెం

ఆమెకు

బ్రతుకంతా సాధనం
చెమటోడ్చే జీవనం
బిడ్డ పైనే భావనం

చూడ

ఆమె బ్రతుకు పావనం
ఉన్న తావు పూవనం
లేదు సాటి యీజగం

చూపు

అంతు లేని అనురాగం
సంతు పైన మమకారం
ఎన్న లేని సహకారం

తలచ

దేవి లాంటి ఆకారం
జగతి కామె శ్రీకారం
ధరణి మీద ఓంకారం

చేతు నేడు నమస్కారం

